RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 272 పేజీలు : 8 వెల: రూ : 2 మంగళవారం, 20 - ఫిబ్రవరి 2024

# ప్రధాని మోడీ జమ్మూలో పర్యటన..

## విద్యారంగానికి పెద్దపీట..13,375 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం

వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 20న జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటి ఖర్చు రూ.30,500 కోట్లు. జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రెండో పర్యటన ఇది. ప్రధాని ఈ పర్యటనను జాతికి అంకితం చేయనున్నారు.ఈ సమయంలో ప్రధాని మోడీ జమ్మూలో నిర్మించిన ఎయిమ్స్ ను కూడా ప్రారంభించబోతున్నారు. ఈ ఆసుపత్రికి పునాది రాయిని మోడీ 2019 ఫిబ్రవరిలో వేశారు. ఎయిమ్స్ ప్రారంభోత్సవంతో కాశ్మీర్‌తో పాటు లేహ్ లడఖ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు చికిత్స కోసం అక్కడక్కడ తిరగాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా 48.1 కి.మీ పొడవైన బనిహాల్-సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ రైలు విభాగం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతూ 272 కి.మీ పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు



విభాగంలో ముఖ్యమైన భాగం. రాంబన్ జిల్లా చుట్టుపక్కల గ్రామాల ప్రజలలో ఈ రైల్వే సెక్షన్ పట్ల చాలా ఉత్సాహం ఉంది. దీంతో ప్రతి సీజన్‌లోనూ తక్కువ ఖర్చుతో ఆ ప్రాంత ప్రజలకు నమ్మకమైన రవాణా సౌకర్యం లభిస్తుంది.

# 563 పోస్టులతో

## గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల




వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు ఆన్‌లైన్‌లోదరఖాస్తులు స్వీకరించనున్నారు.గతంలో విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా హైకోర్టు రద్దు చేసింది. సరైన నిబంధనలను పాటించకపోవడంతో రెండోసారి ప్రిలిమ్స్‌ను రద్దయ్యాయి. ఇటీవల మరో 60 గ్రూప్-1 పోస్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టులతో పాటు కొత్తగా కలిపి 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేసింది.

# త్వరలో ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్



తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, %దీ=హ% పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడుస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా ఆలోచిస్తోంది.తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బాపు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు. మొన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బాపు అనే స్లోగన్ ఒకటి హైలెట్ అయింది.

# మేడారం వెళ్లేవారికి గుడ్‌న్యూస్..

## భక్తులకు హెలీకాప్టర్ సేవలు..!



వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ కుంభమేళా, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతర మరో రెండు రోజుల్లో మొదలవనున్నది. ఈ నెల 21 నుంచి 24 వరకు మహా జాతర జరగనుంది. ఈ మేరకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జాతరకు ప్రత్యేక బస్సులతో పాటు ట్రైన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రైవేటు వాహనాల్లోనూ చాలా మంది భక్తులు మేడారం వెళ్తున్నారు. అయితే, అన్ని దారులు మేడారం వైపే వెళ్తుండడంతో అకడ విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఉంది. బస్సులు, ట్రైన్లు కూడా ఇప్పటి నుంచే కికిరిసిపోతున్నాయి.ఈ నేపథ్యంలో మేడారం వెళ్లాలనుకునే భక్తులు ఎలాంటి ప్రయాసలు లేకుండా ఈజీగా అమ్మవార్లను దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నది. హైదరాబాద్, హనుమకొండ నుంచి హెలికాప్టర్‌లో వెళ్లి మేడారం సమ్మక సారలమ్మలను దర్శించుకునే వీలు కల్పిస్తున్నది. ఈ మేరకు హెలిటాక్సీ సంస్థ.. తెలంగాణ ప్రభుత్వం, బెంగళూరుకు చెందిన తుంబీ ఏవియేషన్ హెలీకాప్టర్ అందించేందుకు సిద్ధమైంది. ఈ నెల 21 నుంచి 25 వరకు హెలికాప్టర్ సేవలు అందించనున్నది. అక్కడ ఏడు నిమిషాల పాటు ఆకాశం నుంచి జాతరను వీక్షేందుకు జాయ్ కూడా హెలిటాక్సీ ఏర్పాటు చేసింది.హనుమకొండ- మేడారం-హన్మకొండ షటిల్ ఒక్కొక్కరికి రూ.28,999 టికెట్ నిర్ణయించారు. ఈ ప్రయాణంలో భక్తులు హనుమకొండ నుంచి బయలుదేరి మేడారంలో హెలీకాప్టర్ దిగొచ్చు. అక్కడ వీఐపీ దర్శనం అనంతరం తిరిగి హనుమకొండలో దింపుతారు. 20-30 నిమిషాల్లో హనుమకొండ నుంచి మేడారానికి తీసుకెళ్లే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే మేడారంలో ఏరియల్ (జాయ్ కింద 7నిమిషాలపాటు గాలిలో తిప్పేందుకు ఒక్కొక్కరు రూ.4,300 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రాజధాని హైదరాబాద్ మేడారానికి కూడా ప్యాకేజీని ప్రకటించారు. ఆరు సీట్ల సామర్థ్యం కలిగిన చాపర్‌లో ఒక్కరికి రూ.95,833గా టికెట్ ధరను నిర్ణయించారు. బేగంపేట ఎయిర్ నుంచి హెలీకాప్టర్‌ను నడిపించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 7483432752, 9400399999 నంబర్లలో సంప్రదించవచ్చునని సంస్థ తెలిపింది.

# వై నాట్ 175 నినాదంతో

## ముందుకెళ్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి..



వాస్తవ తెలంగాణ న్యూస్ , ఆంధ్రప్రదేశ్ : దానికనుగుణంగా పక్కా ప్లానింగ్ తో ముందుకెళ్తున్నారు. ఇప్పటికే సిద్ధం పేరుతో ఎన్నికల సమరశంఖం పూరించారు ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మూడు సిద్ధం బహిరంగ సభల నిర్వహణ ద్వారా పార్టీ కేడర్ లో జోష్ పెంచారు. పార్టీలో కింది స్థాయి కార్యకర్తలకు సైతం దగ్గరయ్యేలా సిద్ధం సభలు నిర్వహించారు. మొదటి సభను ఉత్తరాంధ్రలోని భీమిలిలో నిర్వహించారు. రెండోసారి సిద్ధం సభను ఏలూరు జిల్లా దెందులూరు లో నిర్వహించారు. మూడో సభను ఈనెల 18న ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించారు. ఈ సభలకు కనీవినీ ఎరుగని రీతిలో పార్టీ కేడర్ తో పాటు కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఈ సభలకు ముందు వరకూ ప్రభుత్వ కార్యక్రమాల కోసం బహిరంగ సభల్లో పాల్గొనేవారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ప్రభుత్వ కార్యక్రమాలు కావడంతో ప్రతిపక్షాల విమర్శలపై తక్కువగానే స్పందించేవారు. అయితే సిద్ధం సభల్లో మాత్రం తెలుగుదేశం పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ గా చేసి దూకుడుగా ముందుకెళ్లారు. ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై విమర్శలు గుప్పించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఏ రకంగా అందించింది, గత ప్రభుత్వంలో ఏ విధంగా పథకాలు అందేవి అనేది ప్రజలకు అర్థం అయ్యేలా వివరించారు. చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ వాటిని అమలుచేయలేదని బహిరంగ సభల్లో విమర్శించారు. తనను ఎదుర్కొనలేక ఇతర పార్టీలతో జత కడుతున్నారని ఎద్దేవా చేసారు. ముఖ్యంగా చివరి సిద్ధం సభ రాప్తాడులో కనీవినీ ఎరుగని స్థాయిలో జరిగిందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఒక పార్టీ ఎన్నికల సభకు ఇంతపెద్ద ఎత్తున జనం తరలిరావడం ఇదే ప్రథమం అని కూడా చెబుతున్నారు. మూడు సభలు పూర్తయ్యాయి..కేడర్ లో జోష్ పెరిగింది. ఇక తర్వాత ఏం చేయాలి. ఎలా ముందుకెళ్లాలి.. ఎన్నికల ప్రచారం, ప్రణాళిక ఎలా ఉండాలనే అంశాలపై ప్రస్తుతం సీఎం జగన్ దృష్టి సారించారు.ఐప్యాక్ టీంతో కలిసి వ్యూహరచన చేసిన సీఎం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి నివేదికలు, ప్రజా స్పందన పై సర్వేలు చేయిస్తుంటారు. ముఖ్యంగా ఐప్యాక్ టీంతో ఎప్పటికప్పుడు పరిస్థితులు అడిగి దానికనుగుణంగా ముందడుగు వేస్తుంటారు. తాజాగా మరోసారి ఐప్యాక్ టీంతో పాటు పార్టీ ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్పటికే మూడు చోట్ల సిద్ధం సభలు పూర్తికావడంతో తరువాత ఏ రకంగా ముందుకెళ్తే బాగుంటుందనే దానిపై చర్చించారు. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఇంచార్జిల మార్పులో ఐప్యాక్ సర్వేలు పరిగణనలోకి తీసుకున్నారు ముఖ్యమంత్రి. తాజా సమావేశంలో ఎన్నికలకు సంబంధించిర వ్యూహాలు, అభ్యర్థుల మార్పులు సంబంధించిన ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఏయే స్థానాల్లో సిట్టింగ్ లు లేదా ఇంచార్జిల పరిస్తితి ఎలా ఉంది.? ఇంకా ఎక్కడైనా మార్పులు చేర్పులు చేయాలా అనే అంశాలపై చర్చించినట్లు తెలిసింది. అలాగే ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టేలా, పార్టీ క్యాడర్ ను, నేతలను ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం చేయాలని దానిపై చర్చించినట్లు తెలిసింది. సిద్ధం సభలతో గతంలో కేడర్ తో ఉన్న గ్యాప్ తొలగిపోయినట్లే అనే నిర్ణయనికి వచ్చారు. రాబోయే రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎలా ఉండాలనే దానిపై చర్చించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఎక్కువ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొత్తానికి రాబోయే రోజుల్లో ప్రతిపక్షాలను మరింత ఇరుకున పెట్టేలా జగన్ వ్యూహాలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# వక్ఫ్ బోర్డు చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండి రఫిక్




రామంతపూర్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ వక్ఫ్ బోర్డ్ నూతన చైర్మన్ గా సయ్యద్ అజమాతుల్లాహ్ హుస్సేన్ నియమితులైన సందర్భంగా ఆయనను రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్, మహమ్మద్ వాజిద్ బాబాలు లు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అజ్మతుల్లాహ్ హుస్సేన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మైనార్టీ సోదరులు తన దృష్టికి తీసుకువచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేశానని వెల్లడించారు. రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ద్వారా రావలసిన సౌకర్యాలను తమ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# అల్లు అర్జున్ మామను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చిరంజీవి యువత ఫ్యాన్స్, అల్లు అర్జున్ ఫ్యాన్స్




ఉప్పల్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ గా వ్యవహరించిన, ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, సినీ నటుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ- కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా వారిని బంజారాహిల్స్ లోని వారి నివాసం లో ఉప్పల్ చిరంజీవి యువత అధ్యక్షుడు బోరం పేట జయకృష్ణ ముదిరాజ్,అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవి, ఉప్పల్ అల్లు అర్జున్ ఫ్యాన్ అధ్యక్షుడు మామిళ్ల రాజు లు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ కార్పొరేటర్ల పాలాభిషేకం

## -జిహెచ్ఎంసికి బడ్జెట్లో రూ.1100 కోట్ల నిధుల కేటాయింపు పట్ల హర్షం




హైదరాబాద్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిహెచ్ఎంసి కాంగ్రెస్ కార్పొరేటర్లు సోమవారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో జిహెచ్ఎంసికి రూ.1100 కోట్ల నిధులను కేటాయించడం పట్ల కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా బల్దియా కార్యాలయంలో కార్పొరేటర్లు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది.జిహెచ్ఎంసి అప్పులకుప్పగా మార్చిన గత ప్రభుత్వం: రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహానగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ తెలిపారు.ప్రభుత్వం నిధులను కేటాయిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేందుకు కృషి చేయడాన్ని హర్షించారు.గత ప్రభుత్వం జిహెచ్ఎంసిని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. రూ.7000 కోట్ల అప్పులను చూపిందని ఆరోపించారు.గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా జిహెచ్ఎంసికి నిధులను కేటాయించి ఆదుకున్న చరిత్ర ఉందన్నారు .మేయర్ కనీసం కౌన్సిల్ సమావేశం కూడా ఏర్పాటు చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.జిహెచ్ఎంసి బడ్జెట్లో అంకెల గారడీ తప్ప అభివృద్ధికి నిధులు మాత్రం కనిపించడం లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు మందముల రజితపరమేశ్వర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,బొంతు శ్రీదేవి ,విజయారెడ్డి ,స్వర్ణరాజ్ శివమణి ఎస్ .ఎన్ రెడ్డి ,జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాట్ చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**రామంతపూర్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ):** రామంతపూర్ మెయిన్ రోడ్ లోని చత్రపతి శివాజీ విగ్రహం వద్ద జరిగిన సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి 394 వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ మహారాజ్ అని అలాంటి యోధుడి జన్మదినాన్ని వేడుకగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్ర గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాజీ అసోసియేషన్ ప్రతినిధి తిండేరు హనుమంతరావు, కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్, శాంతి సాయి జెన్ శేఖర్, జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేకర్, డాక్టర్ బి.వి చారి, కాలేరు జై నవీన్, వి. యాదగిరి పాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరమేశ్వర్ రెడ్డిని కలిసిన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్



ఉప్పల్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా నియమితులైన జి.ఆంజనేయులు సోమవారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సర్కిల్ పరిధిలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే అధిష్టాన వర్గం దృష్టికి తీసుకువెళ్లి అవసం-మైన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని కమిషనర్కు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను తరితెగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

# బీరప్ప దేవాలయ రోడ్డును లెవెల్ చేసి చెత్తను తొలగించాలని ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు కాలనీ వాసుల వినతి



రామంతపూర్, ఫిబ్రవరి 19 ( వాస్తవ తెలంగాణ ):వెంకట సాయి నగర్ కాలనీ లోని బీరప్ప దేవాలయం రోడ్డు లెవెల్ లేక గుంతలు ఉండడంతో కాలనీవాసులు, దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుందని, మూసి నాలా చుట్టూ ఉన్నటువంటి ఫెన్సింగ్ గేట్లు తెరిచి ఉండడం వలన మూసినాలలో చెత్త వేస్తున్నారని ఆ చెత్తను వీధి కుక్కలు రోడ్డు పైకి లాక్కొచ్చి రోడ్డుపై పడేస్తున్నాయి. దీనివలన కాలనీ కాలనీవాసులు మరియు దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుందని ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు సమస్యలను తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ మీ సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను పంపించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఏ. విజయేందర్ రెడ్డి, ఆర్ గోవింద్, అశోక్, శీను, మహేష్, నవీన్, శంకర్, ఐలేష్ యాదవ్, సునీల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహా వీరుడు ఛత్రపతి శివాజీ అని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎం కార్యాలయం సమీపంలోని మూల మలుపు వద్ద అరె కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాడి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజ్ ఠాకూర్ సూచించారు. ఈ సందర్భంగా శివాజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అరె కులస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి మేడారానికి పాదయాత్ర

సన్మనించినా నాగారం కాంగ్రెస్ అధ్యక్షడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ న్యూస్ మరో పదేళ్లు రేవంత్ రెడ్డి సీఎం గా ఉండి తెలంగాణ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనీ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, తెలంగాణ నవనిర్మతా గా రాష్టన్ని అభివృద్ధి పరచాలని ఓయూ నుండి మేడారం కు పాదయాత్ర చేస్తు వస్తున్న ఓయూ జఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ మిత్ర బృందం ను భువనగిరి నందు కలిసినా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కిలారి శ్రీనివాస్ యాదవ్, దాసరి రామ్ రెడ్డి కలిసి శాలువా ,పూలమాలతో సత్కారించి అభినందనలు తెలిపారు



# అనాధ పిల్లలకు నీలం మధు అపన్నహస్తం.

**తల్లి తండ్రులని కోల్పోయిన ముగ్గురు పిల్లలకి అండగా నిలిచిన నీలం మధు.**

**ఒక్కొక్కరికి 50 వేల ఫిక్స్ డిపాజిట్.**

**ప్రస్తుత ఖర్చులకు మరో 50 వేలు.**

**భవిష్యత్తు లో సైతం అండగా ఉంటా.**

**పూర్తి సహాయ అందిస్తా: నీలం మధు ముదిరాజ్.**

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలం కోల్గూరు గ్రామానికి చెందిన నీరుడి భాస్కర్ డ్రైవర్ గా పనిచేస్తూ మరొక పక్క సొంత మాస్కురిగా పనిచేసేవాడు. అయితే ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మరణించాడు. భాస్కర్ కు భార్య కవిత తో పాటు ముగ్గురు పిల్లలున్నారు, భాస్కర్ మరణించడంతో పిల్లలకు కవిత అన్ని తానై వ్యవహరిస్తూ మాస్కురిగా ఉద్యోగం చేస్తూ పిల్లల్ని పోషించుకుంది. అయితే విధి ఆడిన వింత నాటకంలో కవిత సైతం తీవ్ర ఆనారోగ్యంతో కన్నుమూసింది. దీంతో ముగ్గురు పిల్లలు కావ్య(6), శ్రీ వాణి(4), కుమార్(18 నెలలు) అనాధలై రోడ్డున పడ్డారు, కవిత కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో పిల్లల పోషణ ఇబ్బందిగా మారింది.సంవత్సరం వ్యవధిలో తల్లి దండ్రులను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న ముగ్గురు చిన్నారులకు కాంగ్రెస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ అండగా నిలబడి సోమవారం గజ్వేల్ మండలం కొల్గూర్ లో చిన్నారులను పరామర్శించి అండగా ఉంటానని ఆపన్న హస్తం అందించారు. అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి తన మంచి మనసుని మరోమారు చాటుకున్నారు. ముగ్గురు పిల్లలు అనాధలై తీవ్ర కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిన నీలం మధు పరిస్థితి విని చలించిపోయారు. ఆ పిల్లలకు అండగా నిలబడాలని నిర్ణయించుకుని



పెద్ద మనసుతో ఒక్కొక్కరికి 50 వేల చొప్పున ముగ్గరికి కలిపి రూ. లక్ష యాభై వేలు పిల్లల పేర్లపైన ఫిక్స్ డిపాజిట్ చేశారు. అంతే కాకుండా పిల్లల బాగోగులు చూసుకోవడానికి తక్షణ ఖర్చుల కింద మరొక యాభై వేల రూపాయలను అందించి తన ఉదారతను చాటుకున్నారు, భవిష్యత్తులో సైతం పిల్లల చదువుల కోసం తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.అమ్మ నాన్నలను కోల్పోయి బిక్కుబిక్కుమంటున్న పిల్లలకు నీలం మధు అండగా నిలబడి ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రాంతంతో సంబంధం లేకుండా ముగ్గురు చిన్నారులు కష్టంతో ఉన్నారని తెలియగానే వారిని పరామర్శించి అండగా నిలబడడన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలం రాజు, ఎంపీటీసీ స్వామి, గుంటూరు శ్రీను, రోటెల శ్రీను, డా,, సత్యానారాయణ, రావుల రాజు, కనకయ్య,నర్సింలు, మన్నే వెంకటయ్య, నర్సింలు, సాయి బాబా, సురేష్, రాజు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసులు కమిషనర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్ ఎం.శ్రీనివాసులు ఐపీఎస్ పోలీస్ అధికారులతో కలిసి గోదావరిఖని గోదావరి వద్ద జరిగే రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించి పోలీస్ అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు ఆదేశాలును జారీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ....సమ్మక్క,సారలమ్మ జాతర వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగాకుండా భారీ కెట్స్ ఏర్పాట్లు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, భక్తుల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు, జాతరలో దొంగతనాలు జరగకుండా స్పెషల్ టీం ఏర్పాటు చేశామని,సిసి కెమెరాల ఏర్పాటు మరియు పోలీసు సిబ్బంది సివిల్ డ్రెస్ లలో ప్రజల ఉంటూ ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్ పరశీలన, అక్కడ కావాల్సిన ఏర్పాట్లు, విద్యుత్ లైట్స్, సౌకర్యం, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు,



కావాల్సిన వాటిపై అధికారుల, ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు, ఆదేశాల ఇవ్వడం జరిగింది అని అదేవిధంగా జాతరకు వచ్చే ప్రజలు పోలీసు వారికి సహకరిస్తూ ట్రాఫిక్ రూల్స్ మరియు వాహనాలను రోడ్లపై గెలుపకుండా పార్కింగ్ స్థలాల్లో పార్కు చేసుకొని సురక్షితమైన ప్రయాణంతో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరడం జరిగింది.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

మేడ్చల్ వస్తావా తెలంగాణ :బలమైన పరిపాలనా వ్యవస్థను స్థాపించి అతని విధానాలు అందరినీ కలుపుకొని, అన్ని విశ్వాసాలు, సంఘాలను గౌరవించేవి శివాజీ కలలుగన్న సమాజమని బీఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ కొనియాడారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ లోగల చత్రపతి శివాజీ విగ్రహానికి బీఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నే-ర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ రవీందర్, మాజీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించాలనేది కాంగ్రెస్ లక్ష్యం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ భవనానికి శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని సింగరేణి మెడికల్ కాలేజీకి అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో 16. కోట్ల 20 లక్షల తో క్రిటికల్ కేర్ భవనానికి శంకుస్థాపన. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మరో 50 పడకలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే రామగుందానికి మంచి పేరు వచ్చేలా చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు,



కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 4వ నేషనల్ ఓపెన్ కరాటి మరియు కుంపు పోటీలలో ప్రతిభ చూపిన బుడోకాయ్ విద్యార్థిని విద్యార్థు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :4వ నేషనల్ ఓపెన్ కరాటే మరియు కుంపు ఛాంపియన్ షిప్ పోటీలను యూసుఫ్ గూడా ప్రాంతంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో కరాటే



లెజెండ్ సుమన్ తల్వార్ ఆర్ ఎస్ కె ఏ చైర్మన్ పర్యవేక్షణలో ఎన్ లక్ష్మీ సామ్రాజ్యం ఆర్ ఎస్ కె ఏ ఫౌండర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కామేశ్వరరావు సమక్షంలో బుడోకాయ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 30 మంది విద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన 4వ నేషనల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫు పోటీలలో 30 మంది బంగారు పతకాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా బుడోకాయ్ మాస్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులలో కట్టా తేజశ్రీ పోటీ చేసిన రెండు విభాగాలలో బంగారు పతకాలను సాధించడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వారిని ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు.



అనంతరం కరాటే లక్ష్మి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు.

# శివాజీ జీవితమే స్ఫూర్తిదాయకం

**గీతమ్ లో ఘనంగా శివాజీ మహరాజ్ 394వ జయంతి**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవితం మనందరికీ ఓ స్ఫూర్తిదాయకం, ప్రేరణ అని గీతం విశ్వవిద్యాలయం, హెదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అన్నారు. హెదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శివాజీ 394వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రాంగణంలో నెలకొల్పిన శివాజీ మహరాజ్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ, గొప్ప పరిపాలకుడిగా, ఉదార పౌర పాలన స్థాపకుడిగా కీర్తిని పొందారని చెప్పారు. ఆయన గాథలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.గీతం రెసిడెంట్ డైరెక్టర్ జీవీవీఎస్ఆర్ వర్మ, ఎన్ఎస్ఎస్, స్టూడెంట్ లెఫ్ట్ సమున్వయకర్తలు, పలువురు



అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ జయంతి వేడుకలలో పాల్గొని శివాజీ మహరాజు ఘన నివాళి అర్పించారు. ఆయన విజయ గాథలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# ముగిసిన ఎన్నికల సెక్టార్ అధికారులు శిక్షణ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని రానున్న ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగానే ఎన్నికల సెక్టార్ అధికారులు పోలీస్ అధికారులకు ఉదయగిరి పట్టణంలోని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణ ముగిసింది ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కావలి డిఎస్పి ఎం వెంకటరమణ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టార్ అధికారులు అనుసరించాల్సిన పలు అంశాలపై సూచనలు

# ముదిరాజ్ ల హక్కుల సాధనకు కృషి చేయండి

**బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలి..**
**ముదిరాజ్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలి**
**నీలం మధు ను కోరిన ముదిరాజ్ సంఘం నాయకులు..**
**ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్న నీలం మధు..**
**గజ్వేల్ లో నీలం మధు కు ఆత్మీయ సన్మానం..**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:ముదిరాజుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు కృషి చేయాలని గజ్వేల్ ముదిరాజ్ సంఘం నాయకులు నీలం మధు దృష్టికి తీసుకుని వచ్చారు.నీలం మధు కాంగ్రెస్ పార్టీ లో చేరికను మరియు బీసీ కులగణన ను స్వాగతిస్తూ సోమవారం గజ్వేల్ నియోజికవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లారెడ్డి గార్డెన్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నేత నీలం మధు ను ఘనంగా సత్కరించారు. ముదిరాజ్ కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు మారినా ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం జరగట్లేదని వాపోయారు. ముదిరాజ్ లను బీసీ "డి" నుంచి బీసీ "ఏ" లోకి మార్చాలని కోరారు. ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కోరారు.అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు



సామాజిక న్యాయం చేసే దిశగా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. బీసీ కుల గణన పూర్తయితే జనాభా దామాషా ప్రకారం న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ముదిరాజుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ముదిరాజులందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ రాష్ట్ర కన్వీనర్ తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం, అల్లుడు జగన్ ముదిరాజ్ రాష్ట్ర కో కన్వీనర్, గుంటుక శ్రీనివాస్,గొడుగు స్వామి, తలారి బిక్షపతి,డాక్టర్ లింగ సత్యనారాయణ, రాగుల రాజు,శ్రీరాముల నర్సింహులు, ఇండ్ల కన్నయయ్య,కుంట సత్యం,దేశ్యబోయిని నర్సిములు,గజంరాజు, సాయిబాబా,రోట్టేలా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# మానవీయ సేవకు జాతీయ అవార్డు



**భారతరత్న పీవీ స్మారక అవార్డు**
**పదివేల నగదు ప్రశంసా పత్రం**

ఉదయగిరి,ఫిబ్రవరి 19.ఇది నిజం ప్రతినిధి :నెల్లూరు జిల్లా ఉదయగిరి కి చెందిన ప్రముఖ వైద్యుడు సామాజిక సేవా కార్యకర్త సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఎస్ ఎం బాషా కు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న దివంగత ప్రధాని పీవీ నరసింహారావు ప్రైడ్ ఇండియా నేషనల్ అవార్డ్ వరించింది.న్యూఢిల్లీలోని మదర్ తెరిసా చారిటబుల్ సర్వీస్ ట్రస్ట్ 2019 నుంచి 2022 వరకు కరోనా కాలంలో సేవా కార్యక్రమాలు చేపట్టిన వారి కోసం ఉద్దేశించిన ఈ అవార్డు దక్షిణ భారతదేశంలో హైదరాబాదు వాసికి ఎంపిక చేయడం గమనార్హం. పదివేల రూపాయల నగదు తో పాటు ప్రశంసాపత్రము షీల్డ్ అందిస్తారు. గతంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న బాషా ఈసారి మరో అవార్డు అందుకోవడం నెల్లూరు జిల్లా ప్రజలకు గర్వకారణం. జర్నలిస్టు పితామహుడు రామనాథ్ గోయంకా స్మారక అవార్డు, జమాతే ఇస్లాం వారి సేవా పురస్కారం తదితర అనేక అవార్డులు అందుకున్నప్పటికీను అంతర్జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం ఇది రెండవసారి.విద్యార్థి యువజన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న బాషా విద్యాభ్యాసం అనంతరం ఆయుర్వేద శాస్త్రంలో బిఏఎంఎస్ పూర్తి కొంతకాలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ గా పనిచేశారు. అనంతరం నెల్లూరు జిల్లా ఉదయగిరి లో ప్రజా వైద్యశాలను ప్రారంభించి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ నియోజకవర్గ ప్రజలకు చిరపరచితుడయ్యారు. జన విజ్ఞాన వేదికలో క్రియాశీలక బాధ్యతలు చేపట్టి అక్షరాస్యత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని మధ్య వ్యతిరేక పోరాటం సారా వ్యతిరేక ఉద్యమాలకు నేతృత్వం వహించారు.జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉదయగిరి విద్యా వైద్య రంగాల్లో ఎంతో వెనుకబడి ఉందని గుర్తించి సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం నెల్లూరు చెన్నై లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చుతో కూడిన పని కనుక నెల్లూరు, చెన్నై, హైదరాబాదు ల నుంచి స్పెషలిస్ట్ వైద్యులను రప్పించి తన వైద్యశాలలో ఉచితంగా వైద్య సేవలు, అందించారు. వైద్యంతో పాటు ఉచితంగా మందులను కూడా అందించిన ఘనత తొలిసారిగా బాషాకే దక్కుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే మూడు దశాబ్దాల క్రితం ఉచిత వైద్య చికిత్సా శిబిరాలకు ఆయనే శ్రీకారం చుట్టారు. అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్ కె రాజు పిలుపుమేరకు సారా వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొని చిన్నగంపల్లి నుంచి దూబగుంట వరకు జరిగిన సారా వ్యతిరేక పాదయాత్రకు నాయకత్వం వహించారు. ప్రజా వైద్యుడు గస మానవీయ సేవా తత్పరత చాటుకున్నారు. 1994 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అప్పటి మంత్రి మాదాల జానకిరామ్ తో తలపడి ఓటమి చవిచూసినప్పటికిన్ను బిజెపి కంటే ఎక్కువ ఓట్లు సాధించి పత్రికల్లో పతాక శీర్షికల్లో చర్చ నియాంశమయ్యారు. నెల్లూరు జిల్లా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడిగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం ఉచితంగా మందులు, కంటి అద్దాలు, చెవిటి వాళ్లకు మిషన్లు, అంగ వికలాంగులకు రాజస్థాన్ నుంచి కృతిమ పాదాలు, పరికరాలు, ట్రై సైకిల్స్ అందించి అప్పటి కలెక్టర్ బి రాజశేఖర్ చేతుల మీదుగా అందించి ప్రశంసలు పొందారు. వధాన్యుల చెయ్యుత, నెల్లూరులోని తన మిత్రులైన డాక్టర్ల సహకారం, జర్నలిస్ట్ అసోసియేషన్ నేతృత్వంలో నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, కలిగిరి, వింజమూరు, కావలి, నెల్లూరు,గ్షుడ్డురు,ఓజిలి, నాయుడుపేట, తదితర అనేక ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. మానవీయ విలువలకు పెద్దపీట వేసి చేత అధికార అనధికారుల ప్రముఖుల, రాజకీయ నాయకుల చేత ప్రశంసలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులను ఉచిత వైద్య శిబిరాలకు ఆహ్వానించి స్థానిక వైద్య అవసరాలు, దయనీయ పరిస్థితులు అవగాహన చేసుకునే అవకాశం కల్పించారు. వైద్యాధికారులను రెవెన్యూ అధికారులను ఉచిత వైద్య శిబిరంలో భాగస్వాములను చేయటంలో ఆయన శైలి సర్వత్రాభినందన అందుకుంది. ఒక సాధారణ జర్నలిస్టు, ప్రయివేట్ వ్యక్తి అంత మంది జిల్లా అధికారులను, మెడికల్ క్యాంపుకు రప్పించి వేలాది మందికి ఉచిత వైద్యాన్ని మందులను ఇప్పిస్తున్నాడంటే ప్రభుత్వ పరంగా మనమెందుకు చేయలేకపోతన్నామని కలెక్టర్ బి. రాజశేఖర సభావేదికపైనే జిల్లా అధికారులను ప్రశ్నించారు. వచ్చిన రోగులను చ్షుసి ఆశ్చర్యపోయారు. ఒక జర్నలిస్టు ఇంత చేయగలిగితే ప్రభుత్వంలో ఉన్న మనం ఎంతైనా చేయవచ్చు అని అధికారులను ఆదేశించి కార్యోన్ముఖులను చేయడం బాషా చరిత్రలో మరుపురాని సంఘటనగా పేర్కొనవచ్చు. వృత్తి రీత్యా నెల్లూరు నుంచి హైదరాబాదుకు మకాం మారినప్పటికీ మానవీయ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టలేదు. అక్కడ కూడా పదిమందిని కూడగట్టి ప్రజాసేవకు సమాయత్తం చేయటంలో సఫలీకృతులయ్యారు. విశ్వనగరంగా పేరుగాంచిన హైదరాబాదులో కరోనా మహమ్మారి కల్లోలం సృష్టిస్తున పుడు ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించిన నేపథ్యంలో పేదల, రోజువారి కూలీల బతుకులు ఛీద్రమైనాయ. వలస కూలీలు బతుకులు రోడ్డున పడ్డాయి. ఒక్క పూట కూడా తినడానికి తిండి లేని దయనీయ స్థితిగతులను హృదయ విదారక దృశ్యాలను చూసి చలించిపోయిన బాషా వారిక అండగా



నిలిచారు. న్యూస్మేట్ మీడియా సర్వీసెస్ ద్వారా రోజు రెండు వందల యాభై నుంచి 300 మందికి భోజన సౌకర్యంతో పాటు ఒక్క లీటరు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించగలగటం అప్పట్లో జిహెచ్ఎంసి అధికారుల ప్రశంసలకు కారణమైంది. కరోనాలో ఆకలితో చావకూడదని ఆయన చేపట్టిన భోజనం అందించె కార్యక్రమం చాలామందికి మార్గదర్శకమైంది. న్యూస్ మేట్ టీం ద్వారా హైదరాబాదులోని ముజం జాహి మార్కెట్, కరాచీ బేకరీ, నాంపల్లి స్టేషన్, ఉస్మానియా హాస్పిటల్, రాయల్ లాడ్జి, తదితర 50 చోట్ల మ్బైల్ వ్యాన్ లో రోజు వారి కూలీలకు అన్నం లేని బీహారీలకు,వలస క్షులీలకు భోజన సౌకర్యం కల్పించి వారి పెద్ద మనసును చాటుకున్నారు. రంజాన్ మాసంలో న్యూస్మేట్ జర్నలిస్టులు తమ కుటుంబం సభ్యుల కోసం కుటుంబ ఖర్చులకోసం దాచుకున్న డబ్బులను సైతం ఈ పేదలకు ఆహార పంపిణీ కోసం వెచ్చించమని ఇచ్చిన పిలుపుకు స్పందించి వచ్చిన జర్నలిస్టుల సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయడం గమనార్హం. రంజాన్ షాపింగ్ మానుకోండి ఆకలితో ఉన్నవాడికి పట్టడం పెట్టండి. మీ షాపింగ్ డబ్బులు తీసుకువచ్చి పేదలకు అన్నదానం చేయండి. అని ఆయన ఇచ్చిన పిలుపు హైదరాబాద్ నగరంలో మారుమోగింది. హైదరాబాద్ పాతబస్తీ హసన్ నగర్ లోని బాబా నగర్ లో రెక్కాడితే గాని డొక్కనిండని కూలీలు పని లేక ఇబ్బంది పడుతున్నప్పుడు వారి కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసరాలను అందించి దయా గుణాన్ని చాటుకున్నారు ఈయన ఒక సమావేశంలో చెప్పిన మాటలు కళ్ళకు నీళ్లు తెప్పించేటటువంటి దయనీయంగా ఉన్నాయి. ఈ సహాయం నేను చేయటం లేదు లేదా మా టీమ్ చేయటం లేదు అల్లా కృప వల్ల అల్లా ఆదేశం మేరకు అన్నార్తులకు అన్నం పెట్టమని రంజాన్ మాసంలో పస్తులెవర్షు వుండక్షుడదని పట్టెడు అన్నం పెట్టి ఆకలి బాధ తీర్చమని దేవుడు చెప్పిన ఆదేశం మేరకు అంట్షు.. నేను సహాయం చేసేంత గొప్ప వాడిని కాను. దానం చేసేంత ధనికుడ్ని కాను. దేవుడు ఒక్కడే సహాయం చేసేవాడు. దాతకు దాత మహాదాత ఆయన మాత్రమే .. తాను నిమిత్తమాత్రుడ్ని ఒక సేవకుడ్ని. అని చెప్పి ఆ నాటి సభలో అధికార అనధికార ప్రముఖులను విశ్మయ పర్చారు. కుడి చేతితో చేసిన సహాయం ఎడమ చేతికి తెలియక్షుడదు అన్నంత గోప్యతను పాటించి పత్రికల్లోనూ టీవీల్లోనూ ప్రచారానికి దూరంగా ఉన్నారు. కేవలం వాళ్లకు వాళ్ల ఆకలి తీర్తే చాలు వాళ్ళు దప్పిక తీర్తే చాలు వాళ్లకు నివాసం ఏర్పాటు చేస్తే చాలు వాళ్లకు ఇక్కడి నుంచి వారి గ్రామాలకు వెళ్తే చాలు. నడిచిపోయేటటువంటి పరిస్థితి లేదు కాబట్టి వాళ్లకు ట్రైన్ ద్వారా బస్సు ద్వారా వారి గ్రామాలకు పంపిస్తే చాలు అందుకోసమే తాను ఉన్నానంటూ ప్రకటించడం పలువురిని ఆశ్చర్యపరిచింది. తానే కాదు తన టీం ఖర్చులు కూడా ఒక పూట అవసరమైతే మనం అన్నం మానుకుందాం. ఒక పూట టీ,సిగరెట్ తాగడం మానేద్దాం. ఒక పూట కూల్ డ్రింక్ తాగడం మానేద్దాం. ఈ డబ్బుతో పేదలకు అన్నం పెడతాం ఈ డబ్బుతో వాళ్లకు చార్జీలు ఏర్పాటు చేసి వారి స్వగ్రామానికి పంపిద్దాం అన్న నిర్ణయం సర్వత్రాభినందనీయం అందరికీ ఆమోదయోగ్యమైంది ఒక్క పిలుపుతో వందలాది మానవతా వాదులు ముందుకొచ్చారు. వలస కూలీలను వాళ్ల స్వగ్రామాలకు సంతోషంగా పంపగలిగారు. చిత్తశుద్ధి,నిజాయితీ, అంకితభావంతో బాషా చేపట్టిన సేవా కార్యక్రమాలకు స్పందించిన విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ లో సముచిత స్థానం దక్కింది. ఆయన సేవలకు మెచ్చి అప్పటి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ద్వారా అత్యున్నత పురస్కారాన్ని అందించారు.సమాజ సేవకు మానవీయ సేవకు ఎల్లలు లేవని నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తి హైదరాబాదు నగరంలో నిరూపించటం అభినందనీయం.

# జిన్నారంలో బిజెపి 'ఘర్ చలో గావ్ చలో'కార్యక్రమం

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో సోమవారం బీజేపీ 'ఘర్ చలో గావ్ చలో' కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ బూత్ నెంబర్ 36, 37, 38లలో మోదీ గ్యారంటీలను ప్రజలకు వివరించారు. మండల అధ్యక్షులు కె. జగన్ రెడ్డి 500 ఏళ్ల నాటి రామ మందిర నిర్మాణం, మోదీ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతాప్ రెడ్డి సీహెచ్లక్ష్మణ్, రమేష్ నర్సిహ్మారెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రేడ్ యూనియన్ కార్యాలయం ప్రారంభం




పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులకు ట్రేడ్ యూనియన్ కార్యాలయాన్ని ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భవన నిర్మాణరంగా కార్మికులకు ట్రేడ్ యూనియన్ అండగా పనిచేస్తుందని భరోసా కల్పించారు. యూనియన్ కు అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందుబాటులో ఉంటూ ప్రజా పాలన అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. నేటి నుండి కార్యాలయంలో కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని



పేర్కొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో ఘనంగా వీరా శివాజీ జయంతి వేడుకలు.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో చేత్రాపతి వీరా శివాజీ జయంతి వేడుకలు నాగారం మున్సిపాలిటీ లో చైర్మెన్ అధ్వర్యంలో కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్,మరియు సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, మాజీ వర్డ్ సభ్యులూ చిన్నం రాజు సాయినాథ్ గౌడ్, మహేష్ యాదవ్,మరియూ నాయకులు, యువకులు చేత్రపతి వీరా శివాజీ వీరా పోరాటా గాధలను స్మారించుకొని, యువకులకు తెలియా చేస్తూ, శివాజీ పాఠనీకీ పులా మాల వేసి విరాత్వన్ని గుర్తు చేసుకున్నారు. మత పరమైన తార తమ్యలు లేని గొప్పా ఓటమెరుగాని వీరా చక్రవర్తి అనీ గుర్తు చేసుకున్నారు.




# హెల్మెట్ పెట్టుకోవడం బాధగా కాకుండా బాధ్యతగా భావించాలి



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:సోమవారం రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ హెల్మెట్ యొక్క ఉపయోగాల గురించి అవగాహన లో హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు ఐపిఎస్. (డిఐజి) ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించగా ఇట్టి ర్యాలి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ నుండి ప్రారంభం అయి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్, మున్సిపాలిటీ జంక్షన్, గాంధీ చౌక్ మీదుగా, 5ఇంక్లైన్. అక్కడ నుండి తిరిగి గాంధీ చౌక్ వరకు వచ్చి ర్యాలీ ముగియడం జరిగింది ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలో పరిధిలో ట్రాఫిక్ రోజురోజుకు పెరుగుతుంది దానిలో భాగంగా ట్రాఫిక్ సమస్యగా మారుతుంది ట్రాఫిక్ సమస్యను తగ్గించాలి అంటే ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్,ట్రాఫిక్ సిగ్నల్స్ రూల్స్ పాటించాలి. అమెరికా లాంటి దేశంలో నిర్మానుషమైన రోడ్లపై కూడా ట్రాఫిక్ సిగ్నల్ పడే వరకు ఆగి ఉంటారని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసేటప్పుడు ఫోటోల ద్వారా జరిమానా పడితే బాధపడతారని, డిస్కౌంట్ కోసం మళ్లీ ఇది ఎదురు చూడాల్సిన అవసరం ఎందుకన్నారు. హెల్మెట్ పెట్టుకోవడం వల్ల కొంత ఇబ్బందిగా ఉంటుందని కొందరు భావిస్తారని,వేడి ఉక్క పోత ఉంటుందని సరైన గాలి రాదని కొందరు, తమ హెయిర్ స్టైల్, కళ్ళద్దాలు బయటికి కనబడడం లేదని హెల్మెట్ పెట్టుకోకుండా కొందరు తిరుగుతారని అన్నారు. హెల్మెట్ వాడి హైదరాబాదులోని ప్రజలకు ఆదర్శంగా మారాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో ఎక్కడైనా ప్రధాన కోడలు ఏమైనా డెవలప్మెంట్ చేయాలి లేదా ట్రాఫిక్ సమస్యలపై సలహాలు సూచనలు ఇవ్వండి అని ప్రజలు కోరడం జరిగింది.అనంతరం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అవగాహనా కల్పించే కొన్ని పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , ఆర్టీవో రంగా రావు, ఎం బి ఐ భీమ్ సింగ్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్రావు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన మంత్రి, కలెక్టర్



చౌటుకూరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా చౌటుకూరు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా సోమవారం సందర్శించారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడి బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్ ఉన్నారు. మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా సోమవారం సందర్శించారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడి బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్ ఉన్నారు.

# పారిశుద్ధ్య సూపర్ వైజరీ సిబ్బందితో సమీక్షా సమావేశం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ . శ్రీకాంత్ మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య విభాగం సూపర్ వైజరీ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధ-ర్భంగా ఆయన మాట్లాడుతూ లోపాలు సరిదిద్దుకుంటూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని అన్నారు. పారిశుద్ధ్య వాహనాలన్నీ పని చేసేలా చూడాలని అన్నారు. సమస్య దృష్టికి వచ్చిన వెంటనే జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త , పొడి చెత్త వేర్వేరుగా స్వీకరించాలని అన్నారు. చెత్త బయట పడ వేసిన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర కు వేలాది భక్తులు విచ్చేస్తునందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బంది సేవలను షిఫ్ట్ ల వారీ గా ఉపయోగించుకొని



జాతర పరిసరాలు , ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు , సెక్రెటరీ జి. రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్ , సునీల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమదానన్ని దోచుకుంటున్న కాంట్రాక్టర్ లు : ఐఎన్టీయుసి అధ్యక్షులు శివసాయి

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:పరిశ్రమలో పనిచేసే కార్మికుల శ్రమదానన్ని కాంట్రాక్టర్ లు దోచుకుంటున్న బొల్లారం ఐఎన్టీయుసి అధ్యక్షులు జె.శివసాయి తీవ్రంగా ఖండించారు. పారిశ్రామిక వాడాలోని ఎ పరిశ్రమ లోనైనా కార్మికులు ఒక్క రోజు పనిచేసిన వాళ్ళ జీతం అందచేయ్యాలని బొల్లారం ఐఎన్టీయుసి అధ్యక్షులు జె.శివసాయి కాంట్రాక్టర్ లను కోరారు.పరిశ్రమల్లో ఇలా ఒక రోజు రెండు రోజు మూడు రోజు ఇలా పది రోజులు పనిచేసి పరిశ్రమకు వేళ్ళని కార్మికుల శ్రమదానన్ని కాంట్రాక్టర్ లు దోచుకుంటున్నారని జె. శివసాయి మండిపడ్డారు. ఇప్పటినుండి ఇలా కార్మికుల శ్రమాదానన్ని దోచుకోకుండా కార్మికులు ఒక్కరోజు పనిచేసిన వాళ్ళ జీతన్ని వాళ్లకు అందచేయాలనీ కాంట్రాక్టర్ లకు విజ్ఞప్తి చేసారు. ఒకవేళ కార్మికుల జీతన్ని వాళ్లకు అందచేయని కాంట్రాక్టర్ లు ఎవ= ౖనా సరే కార్మికులను ఇబ్బంది పెడితే వాళ్లపై పరిశ్రమ ద్రుష్టికి తీసుకెళ్లి వాళ్ళ కాంట్రాక్టర్ రద్దు చేసే విధంగా పోరాడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ లు వాళ్ళ పనితీరుని మార్చుకొని కార్మికుల జీతన్ని వాళ్లకు అందచేయాలనీ బొల్లారం ఐఎన్టీయుసి అధ్యక్షులు జె.శివసాయి కోరారు.



# మనసులోని సకల రుగ్మతలకు విరుగుడు పుస్తకం ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మనస-ులోని సకల రుగ్మతలకు విరుగుడు పుస్తకమే అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నవ తెలంగాణ పబ్లికేషన్స్ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎమ్మెల్యే చిత్ర ప్రభాకర్ సందర్శించారు ఈ నెల 12న ప్రారంభమైన ఈ ప్రదర్శన 25 వరకు కొనసాగుతుందని నిర్వాహకుడు సతీష్ తెలిపారు. పుస్తక ప్రదర్శనను సందర్శించి సాహిత్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు పిల్లలు పెద్దలు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఈ సందర్భంగా గోరఖ్పూర్ ఆసుపత్రి ఘోర నిషాదం, అన్న పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రపాణి సీనియర్



జర్నలిస్ట్, పివి రావు, శ్రీధర్ రెడ్డి శ్రీనివాసరావు నారాయణలతో కలిసి ఆవిష్కరించారు.

# శంకర్పల్లి బస్టాండ్ లో వర్షాకాలం ప్రారంభం కాకముందే అదనపు ప్లాట్ ఫారాలు ఏర్పాటు చేయాలి.

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:శంకర్పల్లి బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం చిన్నగా ఉండ డంతో సరిపోక కొన్ని బస్సులు ఎండలోనే నిలబెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో బస్టాండు 30 సంవత్సరాల క్రితం రెండు ప్లాట్ఫారాలతో నిర్మించారు. ప్రయాణ ప్రాంగణం చిన్నగా ఉండడం కేవలం రెండే ప్లాట్ఫారాలు ఉండటంతో ఆరు రూట్ లకు వెళ్లే బస్సులు ఒకేసారి రావడంతో కొన్ని రూట్లోకి వెళ్లే బస్సులకోసం ప్రయాణికులు ఎండలోనే వేచి చూస్తున్నారు. ఎండాకాలం ప్రారంభమై తీవ్రమైన ఎండలు ఉన్నప్పటికీ బస్సుల కోసం వేచి చూస్తూ చాలామంది రోగాల బారిన పడుతున్నారు. ఇక వర్షాకాలం ప్రారంభమైతే పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతుంది. శంకర్పల్లి బస్టాండ్ ద్వారా హైదరాబాద్ టు డిపో వారికి నెలకు రూ. మూడు లక్షల ఆదాయం సమకూరుతున్నప్పటికీ ప్రయాణికులు బస్సుల కోసం నిలబడేందుకు కనీసం షెల్టర్లు ఏర్పాటు చేయడంలో




ఘోరంగా విఫలమయ్యారు. బస్టాండ్ ప్రాంగణంలో ఖాళీ స్థలం చాలా ఉన్నప్పటికీ అదనపు ప్లాట్ఫారాలు ఏర్పాటు చేయాలని ఎన్నో మార్లు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని స్థానికులు విమర్శిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే అదనపు ప్లాట్ ఫారాలు నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడానికి షటిల్ టోర్నమెంట్

**షటిల్ టోర్నమెంట్ నిర్వాహకులు బొడ్ల బాలరాజ్**



పిట్లం సుధీనం న్యూస్ : క్రీ డా కా రు ౦ ల న ు ప్రోత్సహించడానికి ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెరుగు తాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాల న్నారు. పిట్లం మండల కేంద్రంలో ఈనెల 24 తారీకు లక్ష్మీకాంతరావు క్యాంప్ ఆఫీసు ప్రాంగణంలో, ప్రారంభిస్తున్న షటిల్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని షటిల్ టోర్నమెంట్ నిర్వాహకులు బొడ్ల బాలరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యు-వకులలో దాగివున్న క్రీడల నైపుణ్యాన్ని బయటకు తీసుకురావాలని ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ టోర్నమెంట్లో పాల్గొనేవారు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు ఈ టోర్నమెంట్ లో మొత్తం నాలుగు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని మొదటి బహుమతి11111, రూపాయలు రెండవ బహుమతి 5555 రూపాయలు ,మూడో బహుమతి 3333 రూ-పాయలు, నాలుగో బహుమతి 2222 రూపాయలు మెమొంటోలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు

**- వినియోగించడం మరిచారు**
**ఇదండీ శంకర్పల్లిలో ట్రాఫిక్ సిగ్నల్ పరిస్థితి**
**లక్షలు వెచ్చించి సిగ్నల్స్ ఏర్పాటు చేశారు**
**నిర్వహణ మరిచారు**
**ఇంద్రారెడ్డి చౌరస్తాలో రోడ్డు దాటాలంటే భయం భయం**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ఒకప్పటి ట్రాఫిక్ పోలీసులు ఎంతో హంగు ఆర్భాటంతో శంకర్పల్లి ఇంద్రారెడ్డి చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేశారు.. ఉన్నత స్థాయి అధికారులతో కూడా ప్రారంభోత్సవం చేశారు.. కానీ ఆ తర్వాత ఏమైందో ఏమో వారికే తెలియాలి శంకర్పల్లి చౌరస్తాలో సిగ్నల్స్ పనిచేయడం లేదు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రారెడ్డి చౌరస్తాలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. లక్షలు వెచ్చించి ఎంతో ఆర్భాటంగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసినప్పటికీ కొద్ది రోజులపాటు కొనసాగిన ట్రాఫిక్ సిగ్నల్స్ తర్వాత పనిచేయడం నిలిచిపోయాయి. అసలు వీటి నిర్వహణ బాధ్యత ఎవరు తీసుకున్నారు? ట్రాఫిక్ సిగ్నల్స్ ఎవరు ఏర్పాటుచేయాలి? ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు బాగానే ఉంది. ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని అందరూ ఊహించారు.కానీ దాని నిర్వహణ చేసే అధికారులు తనకెందుకులే అనుకున్నారో ఏమో వాటిని నిర్వహించడం మానుకున్నారు. కాగా ఇదే చౌరస్తాలో శంకర్పల్లికి



చెందిన యువకుడు రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు ఢీకొనడంతో 100 మీటర్ల దూరం ఈడ్చుకుంటూ వెళ్లి శవాన్ని వదిలేసి వాహనం వెళ్ళిపోయింది. ఒక నిండు ప్రాణం బలైంది. మరో నిండు ప్రాణం బలిగాక ముందే పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ట్రాఫిక్ సిగ్నల్ పనిచేసేటట్టు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసు వాహనం ప్రతినిత్యం శంకరపల్లి చౌరస్తాలో ఫోటోలకే పరిమితం అవుతున్నారు కానీ ట్రాఫిక్ నియంత్రణకు వారు తీసుకుంటున్న చర్యలు నామమా-త్రంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు స్పందించి శంకర్పల్లి ఇంద్రారెడ్డి చౌరస్తాలో టాపిక్ సిగ్నల్స్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## అక్రమ మట్టి రవాణ నివారణకు టీం నియామకం

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అక్రమ మట్టి రవాణా నిర్మూలనకు మనోహరాబాద్ మండల స్థాయిలో ప్రత్యేక విజిలెన్స్ టీం ను నియమించినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్, నీటిపా-రుదల ఎస్ఈ ఆదేశాల మేరకు అక్రమంగా మండలంలోని ఆయా గ్రామాలలో చెరువులు, కుంటలు, కాలువల నుండి అక్రమ మట్టి తరలింపును అరికట్టుటకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మండల పరిధిలో ఎప్పటికప్పుడు అలెర్టు గా ఉంటూ అక్రమ మట్టి తరలింపు ను నిర్మూలనకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.



## సంగారెడ్డి జిల్లా ఈనెల 27న సదరం శిబిరం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 27న సదరం శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి డాక్టర్ గాయత్రి దేవి సోమవారం తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు ఈనెల 25న మీ సేవలో ప్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు దివ్యాంగ ఫోటో అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె సూచించారు

## తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి 6వ తేదీన

**మీటింగ్ - 11 మంది కౌన్సిలర్ల సంతకాల నిర్ధారణ పూర్తి -విహార యాత్రల్లో కౌన్సిలర్లు**




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : న్యూస్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ ఛైర్మెన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం పెట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలకు, గత 25 రోజుల నుంచి కొనసాగుతూ వస్తున్న అవిశ్వాసం రాజకీయాల ఉత్కంఠకు వచ్చే నెల 6 వ తేదీన తెరపడనుంది. మున్సిపల్ ఛైర్మెన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్ల సంఖ్య 11 కు పెరిగింది. దీనితో వైస్ చైర్మన్ శ్రీనివాస్ తో సహా 11మంది కౌన్సిలర్లు ఈనెల 11వ తేదీన మెదక్ కలెక్టర్ రాజర్షి షాకు అవిశ్వాస తీర్మాన పత్రం అందజేశారు. కొద్ది రోజుల క్రితం వైస్ చైర్మన్ తో సహా 10 మంది కౌన్సిలర్లు ఛైర్మెన్ పై తిరుగుబావుటా ఎగుర వేశారు. అయితే అవిశ్వాసం పెట్టడానికి కోరం లేకపోవడంతో చైర్మన్ వర్గంలో ఉన్న ఆరుగురు కౌన్సిలర్ల లో నుంచి ఒకరిని తమ వైపుకు తిప్పుకొని 11మందితో చైర్మన్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అవిశ్వాస తీర్మానం లెటర్ ను ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ అవిశ్వాసం పై సమావేశం నిర్వహించడానికి మార్చి ఆరవ తేదీని ఖరారు చేశారు. ఇప్పుడు 16 మంది కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారుగా క్యాంపు రాజకీయాలను కొనసాగిస్తున్నారు. వైస్ చైర్మన్ వర్గంలో 11 మంది కౌన్సిలర్లు ఉండగా చైర్మన్ వర్గంలో ఐదుగురు కౌన్సిలర్లు ఉన్నారు ఈ రెండు వర్గాలు క్యాంపు రాజకీయాలు నిర్వహిస్తున్నారు. అవిశ్వాసం ప్రకటించిన 11 మందిలో మొదట ఒకరు బిజెపి ఇద్దరు కాంగ్రెస్ ఎనిమిది మంది టిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉండగా ఇటీవలనే 8 మంది కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు ఈ వర్గంలో ఒక బీజేపీ కౌన్సిలర్ కూడా అవిశ్వాసానికి మద్దతు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు క ఒక బీజేపీ కౌన్సిలర్ అవిశ్వాసానికి మద్దతు ఇస్తున్నారు అంతే కాకుండా వైస్ చైర్మన్ తో సహా 7 గురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చైర్మన్ పైన అవిశ్వాసం పెట్టడానికి ఒకరిద్దరి ఇందుకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారం తీసుకున్నారు. ఇందులో భాగంగా చైర్మెన్ వర్గంలో ఉన్న ముగ్గురు కౌన్సిలర్లు కలిసి పుట్ట కోటలోని ప్రభుత్వ భూమిలో నుంచి 2వేల గజాల స్థలాన్ని తప్పుడు ధృవ పత్రాలు సృష్టించి అమ్ము కున్న విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదయింది. ఇందులో నాలుగైదు అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న కౌన్సిలర్ వెంకటేశం పై వత్తిడి పెరగడంతో చేసేదిలేక అతను రెండు రోజుల క్రితం వైస్ చైర్మన్ వర్గంలోకి వచ్చేశాడు. దీనితో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కావలసిన సంఖ్య బలం పెరగడంతో చైర్మన్ పైన అవిశ్వాసానికి రంగం సిద్దం అయింది. సోమవారం జిల్లా కలెక్టర్ కు చైర్మెన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు 11 మంది కౌన్సిలర్లు తీర్మాన పత్రాన్ని అందజేశారు. నాలుగైదు రోజుల్లో కౌన్సిలర్లు అందజేసిన అవిశ్వాస తీర్మానం పై సమావేశం జరుగనున్నది. దీనితో చైర్మన్ రవీందర్ గౌడ్ పదవిని కోల్పోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే చైర్మన్ పదవి కోసం వైస్ చైర్మన్ తో పాటు 4, 5 వార్డుల బీసీ కౌన్సిలర్లు పోటీలో ఉన్నారు. మరో వైపు 15వ వార్డు కౌన్సిలర్ కూడా ఆశిస్తున్న వారిలో ఉన్నాడు. నర్సాపూర్ లో జరిగినట్లు ఇక్కడ కూడా ముందుగానే చైర్మన్ పదవి నుంచి రవీందర్ తప్పుకు%శీ%టాడా లేదంటే అవిశ్వాసానికి సిద్ధపడతారా అనేది ఆసక్తిని, ఉత్కంఠ తను కలిగించే సందేహం ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో కలుగుతోంది.

## కొల్చారం నూతన ఎంపీడీవో గా బాధ్యత చేపట్టిన కృష్ణమూర్తి

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్ :మెదక్ జిల్లా కొల్చారం మండల ఎంపీడీవో గా కృష్ణమూర్తి సోమవారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా తాను వరంగల్ జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలియజేశారు. ఉద్యోగరీత్యా కొల్చారం మండలం ప్రశాంతమైనదని ఎంపీపీ మంజుల కాశీనాథ్ ఇతర అధికారులు తెలియజేశారని, విధి నిర్వహణపై ఇక్కడికి రావడం తనకు సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో అధికారుల సహాయ సహకారాలు పొంది, ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కాగా నూతనంగా వచ్చిన



ఎంపీడీవో కృష్ణమూర్తికి ఎంపీపీ మంజుల కాశీనాథ్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, పంచాయతీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బిఎంఎస్ కార్యదర్శి గా వి.రమేష్ నియామకం

దుందిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్:ఫిబ్రవరి 17,18 న గోదావరిఖని పెద్దపల్లి జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర భారతీ-య మజ్దూర్ సంఘ్ వార్షిక మహాసభలలో మేడ్చల్ జిల్లా మల్లంపేట కు చెందిన డా రెడ్డిస్ ల్యాబ్ ఎంప్లాయిస్ మెంబెర్ వి రమేష్( ఎల్.ఎల్.బి) తెలంగాణ రాష్ట్ర బిఎంఎస్ కార్యదర్శి గా నియమితులైన సందర్బంగా కార్మిక క్షేత్రంలో తోటి కార్మికులకు తోడ్పడుతూ జాతీయ స్థాయిలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ జిల్లా కోశాధికారి ఒక్రిడ్జ్ స్కూల్ బిఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీసరి కృష్ణారెడ్డి




## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్-వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఛత్రపతి శివాజీ చౌక్ దగ్గర సోమవారం శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నాగల్గిద్ద మండల యువత యువకులు అభిమానులు ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరించారు. అనంతరం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ...అనంతరం ఖేడ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగలులను ఎదిరించి తన రాజ్యాన్ని నెలకొల్పాడు తన జీవితాంతం ప్రజా శ్రేయస్సును ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకొని అందరివాడు అయ్యాడు అని అదేవిధంగా మరాఠా సామ్రాజ్య స్థాపకుడిలో ఛత్రపతి శివాజీ అగ్రకన్యుడు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో



ఖేడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలం నిర్మేణముల గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఆయన ప్రతిమకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమ భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగలులను ఎదిరించి తన రాజ్యాన్ని నెలకొల్పాడు తన జీవితాంతం ప్రజా శ్రేయస్సుకై ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకొని అందరివాడు అయ్యాడు అని వారన్నారు అదేవిధంగా మరాఠా సా-మ్రాజ్య స్థాపకుడిలో ఛత్రపతి శివాజీ అగ్రకన్యుడు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భక్తిని ఉపేందర్ కడారి ఉపేందర్, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి , శశీధర్ , బి



సందీప్ రెడ్డి , మసుకు వినయ్ , అవుల నాగరాజు. , వేముల మహేష్, నమనంది నరేష్, మస్కు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద ఆడపిల్ల తల్లిదండ్రులకు అండగా కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకం

**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో సోమవారం కన్వెన్షన్ హాల్ లో ఖేడ్ నియోజకవర్గం వివిధ మండలాలకు చెందిన 283 కళ్యాణ లక్ష్మి చెక్కులను నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్ లు పంపిణి చేయడం జరిగింది. గత ప్రభుత్వం లీడర్ లు ప్రజలకు నిర్లక్ష్యం ధోరణి తో అప్పిన చెక్ లు ప్రజా సంక్షేమం దృష్ట్యా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పాలనలో అందరికి ప్రతి సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ , ప్రభుత్వ అధికారులు,వివిధ




మండలాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు,ఎంపీటీసీలు, సర్పంచ్ ఎంపీటీసీ లు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ మాజీ ఎంపీ

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని ముక్టపూర్ గ్రామానికి చెందిన పుండ్లిక్ నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొని నూతన పెట్రోల్ బంక్ ప్రారంబించారు. అనంతరం పెట్రోల్ బంక్ యా-జమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, సంజీవ్ పటేల్,మల్లేశం సెట్, బాబు, సుభాష్,తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ సిఐగా గుర్నాథ్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ.



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ డివిజన్ ఎక్సైజ్ డివిజన్ నూతన సీఐగా గురునాథ్ రెడ్డి పదవి బాధ్యతలు సోమవారం స్వీకరించారు. మహబూబ్నగర్ జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ నుండి నారాయణఖేడ్ ఎక్సైజ్ గా బదిలీపై వచ్చిన గుర్నాథ్ రెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది ఎస్సైలు కలిసి సీఐ కి పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జహీరాబాద్ పార్లమెంట్లు లో బిజెపిలో కోవర్టుల కుట్రకోణం

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో రాబోయే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల కోసంహభారతీయ జనతా పార్టీలో తీవ్రమైన పోటీ నెలకొంది .. ఇదే అదునుగా తీసుకున్నహకొంతమంది పారాషూట్ లీడర్ల, ఇతర పార్టీల నాయకులను తమ వెంబడి వేసుకొనిహహడావిడి చేస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోహాస్తున్నారు. నామినేషన్ల కంటే ముందు వచ్చి తర్వాత పైరవి ద్వార టికెట్లను పొందిన అభ్యర్థులంతా పార్టీ ఫండ్ నుహదొరికినంత దోచుకొని భాజపాను ద్రోహం చేసి వెళ్లారనేది కార్యకర్తలలో చర్చ మొదలైంది. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి నుండి పోటీ చేసి ఓడిపోయిన తర్వాత అభ్యర్థులు పార్టీని విడగా దీంతో నియోజకవర్గంలో కార్యకర్తలు, ఓటర్లు అయోమయంలో పడుతున్నారు. దశాబ్దాల కాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న నిజాయితీగల హనాయకులను పక్కనపెట్టి,హకొందరూ డబ్బులు విసిరి టిక్కెట్లు దక్కించుకున్న వారికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడం తర్వాత కొన్ని రోజులు హడావిడి చేసి, తీర సమయానికి పక్క పార్టీలకు అమ్ముడు పోవడంహపట్ల కార్యకర్తల్లో తీవ్రమైన నిరాశ నెలకొంది . ఇప్పుడు జరగబోయే లోకసభ ఎన్నికల కోసంహకొందరు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర పార్టీలోహకోవర్టులుగాహపనిచేసి భాజపా అభ్యర్థులను ఓడ కొట్టడానికి ప్రయత్నించి, ఇప్పుడుహఅధిష్టానం ఆశీస్సులు మన మాకే ఉన్నాయి అంటూ, టికెట్ మాకే వస్తుందని భాజపా హకార్యకర్తలను ప్రలోభ పెడుతున్నారని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు . మొన్నటి వరకుహరాష్ట్ర భాజపా అధిష్టానం లోకసభలో పోటీ చేసే ముగ్గురు పేర్లనుహఅధిష్టానానికి పంపినట్లు తెలిసిన విషయమే అయినా కూడాహవారికి తమ పేర్లను అధిష్టానం కు పంపించలేదని ఈ కోవర్టు రాజకీయ నాయకులుహభాజపా కార్యకర్తలు చుట్టూ తిరుగుతూహతమకే పార్లమెంట్ టికెట్ వస్తుందనిహచెప్పడం చర్చనీయ అంశంగా మారింది. ఈ కోవర్ట్ లంతా అసెంబ్లీ ఎన్నికల్లో పక్క పార్టీ అభ్యర్థికి సహకరిస్తూ, భాజపా పార్టీ అభ్యర్థి గెలుపు కోసమే పార్టీలో ప చేస్తున్నామని చెప్తూ, ఇక్కడి విషయాలను ఇక్కడికి చేరవే-స్తున్నారు. ఇలాంటి నాయకులే ఇప్పుడు లోకసభ ఎన్నికల్లో కార్యకర్తల మధ్య గందరగోళం మారింది. వేరే పార్టీల నుండి వచ్చి భాజపా కార్యకర్తల మనోస్థైర్యాన్నిహదెబ్బ తీయాలనేహలక్ష్యంగా వీరంతా కోవర్టులుగా పనిచేస్తూనారు.. దశాబ్ద కాలంగా భారతీయ జనతా పార్టీలో నిజాయితీగా పనిచేస్తున్న నాయకులంతా వీరి వైఖరి పై మండిపడుతున్నారు. దేశం కోసం ధర్మం కోసం సమాజ హితం కోసం హిందుత్వమే ఎజెండగా పనిచేస్తున్న నాయకులకే టికెట్లు ఇవ్వాలనిహఇటీవల ఎల్లారెడ్డి నియోజకవర్గ బాజపా పార్టీ నాయకులుహ ఏకగ్రీవంగా తీర్మానం చేసి వారు అధిష్టానానికి సూచిస్తున్నారు .. పక్క పార్టీల నుండి వచ్చిన కోవర్టులను దూరం పెట్టాలని, ఆ కొవర్ట్ నాయకులతోహకార్యకర్తలు అంతా దూరంగా ఉండాలని పలు సందర్భాల్లో సంఘ్ పరివార నాయకులుహహెచ్చరిస్తున్నారు . రేపటి ఎన్నికల్లో వీరంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడినప్పుడు పార్టీ బలహీన పడ్డట్టుగా సంకేతాలు ఇస్తూహభారతీయ జనతా పార్టీని చులకన చేసి కార్యకర్తల్లో నిరాశ నెలకొనేలాహచేస్తారని, అందుకే నిజాయితీగలహ భాజపా కార్యకర్తలు అంతాహజాగ్రత్తగా గమనిస్తూ దశాబ్ద కాలంగా పార్టీ కోసం హిందుత్వం కోసంహకార్యకర్తల కోసమే కష్టపడుతున్న వారికి మద్దతిస్తూ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆదర్శ వీరుడికి ఘన నివాళి

**అంబేద్కర్ పూలే సేవ సమితి**
**కల్లుగీత కార్మిక సంఘాలు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో సోమవారం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి 394వ జయంతి సందర్భంగా మహనీయుడికి అంబేద్కర్ పూలే సేవ సమితి మరియు కల్లు గీత కార్మిక సంఘం ఆద్వర్యంలో నారాయ-ణఖేడ్ పట్టణ కేంద్రంలోని స్థానిక శివాజి చౌక్ వద్ద ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ పూలే పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్.,ప్రధాన కార్యదర్శి వై. పండరి. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ లు మాట్లాడుతు వారి సేవలను మరో సారి గుర్తు చేసుకున్నారు. నేటి సమాజం వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కోఆర్డినేటర్ నరేందర్ గారు. నర్వా మాణిక్యం ముదిరాజ్. నాగిరెడ్డి శంకర్. రాజు తదితరులు పాల్గొన్నారు



# ఖేడ్ ప్రాంతీయ వాహనదారులకు ముఖ్య గమనిక ఖేడ్ ఎస్ఐ విద్యచరణ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నా రా య ణ ఖే డ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో ఎస్ఐ కార్యాలయంలో సోమవారం ఎస్ఐ విద్యచరణ్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...నేషనల్ హైవే పై ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి నిజాంపేట్ మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామస్తులు వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని రాంగ్ రూట్ లో ప్రయాణాలు చేసి ప్రమాదాలు తెచ్చుకోవద్దని రాంగ్ రూట్లో ప్రమాదాలు స్తంభవిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు కూడా రావు కావున తమ గమ్యస్థానాలకు చేరేటప్పుడు సెల్ ఫోన్ ఇయర్ ఫోన్స్ మాట్లాడుకుంటూ వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా,ఖేడ్ పట్టణంలో వాహనదారులు ఇష్ట రాజ్యాంగ రోడ్లపై నిలిపి ఇతరులకు రాకపోకలకు అంతరాయం కలిగిస్తే అలాంటి వాహనదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విద్యచరణ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్

**-జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు**
**-పిట్లం లో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ**

పిట్లం వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే ఓ ధైర్యానికి, పోరాటానికి, వీరత్వానికి మారుపేరు అని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. పిట్లం మండల కేంద్రంలో విగ్రహ దాత జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అందించిన ఆర్థిక సహాయంతో, గ్రామ బజరంగ్దళ్ యువకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా విగ్రహాన్ని ఆవిష్కరించి, పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ%ా % చత్రపతి శివాజీ అంటే ఉదయానికి పోరాటానికి వీరత్వానికి మారుపేరు అన్నారు.ఆ రోజుల్లో మొఘూలులు భారతదేశాన్ని ఆక్రమించుకుంటూ, తమ సామ్రాజ విస్తరణ చేస్తున్న సమయంలో మొదటి హిందూ రాజుగా వారి సామ్రాజ విస్తరణ అడ్డుకొని వారితో విరోచితంగా పోరాడి యుద్ధం చేసిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ 50 సంవత్సరాలు జీవిస్తే 27 సంవత్సరాలు మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధాలు చేసి 300 కోటలు జయించిన మహావీరుడు అని కొనియాడారు.చత్రపతి శివాజీ మహారాజు వీరత్వానికి స్ఫూర్తిగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం భారతదేశంలో మొగల్ సామ్రాజ విస్తరణను అడ్డుకున్న మొట్టమొదటి రాజుగా చత్రపతి శివాజీ మహారాజ్ అయినందున భారతదేశంలోని అందరి రాజులు శివాజీ మహా-రాజ్ కు చత్రపతి అని బిరుదుని ఇచ్చారన్నారు. చత్రపతి అంటే నాయకుడని మేము చేయలేకపోయిన మొగల్ సా-మ్రాజ విస్తరణను మీరు అడ్డుకున్నందుకు మీరు చత్రపతి అని బిరుదుని ఇచ్చారన్నారు. చత్రపతి శివాజీ మంచి లౌకిక పాలకుడని, ప్రజలందరినీ సమానంగా చూసిన గొప్ప వ్యక్తి అన్నారు. మొగల్ రాజ్యాన్ని వ్యతిరేకించాడు తప్ప, ప్రజల్లో తారతమ్యాలను చూడలేదన్నారు. భారతదేశంలో ప్రజలు ఎక్కడున్నా తమ ప్రజలే అని భావించి పాలన చేసిన గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ అన్నారు. అఖండ హిందూ సామ్రాజ స్థాపనకు పూనుకోవాలని, భారత దేశంలోని మొగల్ సామ్రాజ్య విస్తరణకు వ్యతిరేకంగా మిగతా రాజులకు పిలుపునిచ్చిన యోధుడు, ధీరుడు కాబట్టే ఈరోజు చత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశంలో అన్ని పల్లెల్లో, గ్రామాల్లో యువకులకు ఆదర్శంగా నిలిచాడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే ముఖ్య అతిథులు అక్షయ్ పాటిల్ బజరంగ్దళ్ సభ్యులు హిందూ సంఘాలు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కూరెళ్ళ సేవలకు వెల్లంకి చేరిన రాజభవన్



**రాష్ట్ర గవర్నర్ తమిలి సై సౌందర రాజన్**



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయాలం ద్వారా రాబోయే తరాలకు పుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర గవర్నర్ తమిలి సై సౌందర రాజన్ అన్నారు.సోమవారం రామన్నపేట మండలంలో ని వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ... ఈరోజు చాలా పనులలో ఉన్నా కూడా గ్రంథాలయాన్ని ప్రారంభించాలని వచ్చానని, మహానుభావుడు ఆచార్య కూరెళ్ల ని కలవడం చాలా సంతోషంగా ఉందని, అందుకు కారణం ఆయన పుస్తక పఠనం కోసం చేస్తున్న పనులని, పుస్తకాలు మంచి ప్రపంచాన్ని సృష్టిస్తాయని, మంచి స్థానం కల్పిస్తాయని, ఈరోజు వెల్లంకి గ్రామానికి రాజ్ భవనే వచ్చిందని అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎల్లంకి గ్రామాన్ని, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రస్తావించడం పట్ల ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెల్లంకి ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆచార్య కూరెళ్ల ప్రతి ఒక్కరికి రోల్ మోడల్ అని, చదవడం కోసం వారు గ్రంథాలయాలకు చేస్తున్న సేవల పట్ల, రాబోయే తరాలకు వారు అందిస్తున్న పుస్తకాల పట్ల వారికి నేను శాల్యూట్ చేస్తున్నానని అన్నారు.రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కునూరు లక్ష్మణ్ మాట్లాడుతూ :రాష్ట్ర గవర్నర్ గ్రంథాలయాల పట్ల ఎంతో శ్రద్ధ కనబరుస్తారని, కూరెళ్ల గ్రంథాలయానికి 8500 పుస్తకాలు, 1000 నోటు బుక్కులు అందజేస్తున్నారని తెలిపారు. గ్రంథాలయానికి మంజూరు చేసిన చేసిన 10 లక్షల 63 వేల 470 రూపాయల శాంక్షన్ ప్రొసీడింగ్స్ రాష్ట్ర గవర్నర్ కూరెళ్ల విఠలాచార్యకు అందజేశారు.ఈ సందర్భంగా కూరెళ్ల విఠలాచార్య కుటుంబ సభ్యులు రాష్ట్ర గవర్నరును సన్మానించారు.రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్, గవర్నర్ సెక్రెటరీ సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి,తాసిల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీవో యాకుబ్ నాయక్, కవులు, రచయితలు సాహిత్య ప్రియులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.





# ప్రజలే నా స్టార్ క్యాంపెనర్లు అని చెప్పిన దమ్మున్న సీయం వైయస్ : ఎంపీ ఆదాల

**వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం సీఎం గొప్ప నిర్ణయం వాలంటీర్లను ఘనంగా సత్కరించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఎన్నికలకు వెళ్లే ముందు నా ప్రజలే నా స్టార్ క్యాంపెనర్లు అని చెప్పిన దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గడపగడపకు ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా అందించాలన్న



ఆలోచన చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో భాగస్వాములైన వాలంటీర్లను ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇళ్ల వద్దకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆదాల అన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ ఆశ-యసాధన కోసం గౌరవంగా, నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్లకు రానున్న రోజుల్లో గొప్ప మేలు జరిగే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. 32, 33, 34, 35, 36, 37, 38,41డివిజన్లలోని సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లకు ప్రభుత్వం అందిస్తున్న సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అందించారు. నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ లోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో సోమవారం లివాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ



ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అవార్డుల గ్రహీతలైన వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయసాధన కోసం వాలంటీర్లు చేస్తున్న సేవ మహాఅద్భుతం అని, సేవాతత్పరులైన వాలంటీర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తూ హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వాలంటీర్లు చేస్తున్న గొప్ప సేవకు రానున్న రోజుల్లో మంచి బహుమానం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా అందుతుందని ఎంపీ ఆదాల తెలియజేశారు. మీ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి వంటి ఎంతో మేలు జరిగే కార్యక్రమాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్స్ కార్పొరేటర్స్ తాళ్లూరు అవినాష్, షేక్ ఫామీదా, యాకసిరి వాసంతి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, దాసరి అమృత, పిండి శాంతి శ్రీ, కువ్వాకొల్లు విజయలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబినా, 33వ డివిజన్ ఇన్చార్జు బెజవాడ మేఘనాథ్ సింగ్, అలగర ప్రభాకర్, 34 డివిజన్ అధ్యక్షులు షేక్ రియాజ్, 35వ డివిజన్ అధ్యక్షులు యాకసిరి శరత్ చంద్ర, 36వ డివిజన్ అధ్యక్షులు పిండి సురేష్, 38వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, 41వ డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైసిపి అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల రెడ్డి, రైల్వే బోర్డ్ సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరీ, మైనారిటీ నాయకులు కంతర్ అలీ తదితరులతోపాటు ఆ డివిజన్ల వార్డు సచివాలయల సిబ్బంది, అవార్డు గ్రహీతులైన వాలంటీర్లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసు కళాబృందం వారి ఆధ్వర్యంలో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక బస్టాండ్ సెంటర్ నందు సోమవారం శ్రీనివాసు కళాబృందం వారిచే వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ వారి కళాజాత బృందాలతో వీధి నాటకం వేయించి ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం జరిగింది ఈ నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలా సమాజంలో కలిసి బతకాలి మరియు హెచ్ఐవి క్షయ వ్యాధి గల సంబంధం గురించి సుఖ వ్యాధుల గురించి కండోమ్ ఉపయోగం గురించి హెచ్ఐవి ఎయిడ్స్ చట్టం 20 17 గురించి అవగాహన కల్పించడం జరిగింది మరియు వీధి నాటకాల ద్వారా పాటల రూపంలో నృత్య రూపంలో తెలపడం జరిగింది ఈ



కార్యక్రమంలో పి. బాబురావు, స్టాలిన్, విజయ్, లింకు వర్కర్ షేక్ . మున్ని, షేగు. శ్రీనివాసులు , ఈకార్యక్రమంకళాబృందం వారిచే వీధి నాటకం వేయించడం జరిగినది.

# సుడిగాలి పర్యటనలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

పిట్లం సుధీనం న్యూస్ ఫిబ్రవరి 19 :పిట్లం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణ అనంతరం కుర్తి గ్రామం శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గాలిపూర్ గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల స్థితి మౌలిక సదుపా-యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ను శాలుతాతో సన్మానించారు. అనంతరం గాలిపూర్ గ్రామంలో ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు



# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్





పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ పట్టణంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ఘనంగా నివాళు అరిపించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవా నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ నాలుగవ రోజు స్పెషల్ క్యాంపులో భాగంగా కంటేపల్లిలో జలవనరులు నిర్వహణ అవగాహన ర్యాలీ




నెల్లూరు, వాస్తవ తెలంగాణ : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం యూనిట్– 2 ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం కంటే పల్లి గ్రామపంచాయతీ నందు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అవగాహన ర్యాలీని కంటేపల్లి గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల అసిస్టెంట్ హెడ్మాస్టర్ ఎం. శ్రీధర్ గారిచే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పర్యావరణం, విద్య, ఆరోగ్యం, బాలికల విద్య, బాల్యవివాహాలు, బాల కార్మిక సమస్య ,నీటి పొదుపు వంటి పలు అంశాలపై నినాదాలు చేస్తూ గ్రామంలోని అన్ని వీధుల్లో, ఇంటి ఇంటి కి వెళ్లి అవగాహనను కల్పించడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులకి వ్యక్తిగత పరిశుభ్రతను ఎలా పాటించాలని అంశాల పై వీడియో రూపంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే సునీత పర్యవేక్షిస్తూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదుపరి స్కూలు ప్రాగణములో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమము లో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల పై దాడులు హేయమైన చర్య

**జిల్లా ఏ పి యూ డ బ్ల్యూ జె. వైస్ ప్రెసిడెంట్ అజాద్**

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జిల్లా రాప్తాడు లో ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్ట్ పై దాడికి నిరసన గా దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేస్తూ, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరుతూ చింతలపూడిలో జర్నలిస్టు సంఘాలు అధ్వర్యంలో చింతలపూడి ఎస్సై కుటుంబరావు కు వినతి పత్రం సమర్పించారు.

ఈ సంధర్భంగా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అజాద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న న్న జర్నలిస్టుల పై దాడులు చేయడం హేయమైన చర్య అని ,ఇటీవల జర్నలిస్ట్స్ పై దాడులు పెరిగాయి అని అన్నారు. దెందులూరు,చింతలపూడి,ఇప్పుడు రాప్తాడు లో ఇలా జర్నలిస్ట్స్ పై రాజకీయ పార్టీలకు చెందిన అల్లరి మూకలు దాడులు చేయడం జర్నలిస్టులకి రక్షణ లేకపోవడం అని అన్నారు. దాడులకు పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి అని,మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిఅజాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ మరియు ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా



కోశాధికారి నాగ చిన్నారావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు మూర్తి,సతీష్ సీనియర్ పాత్రికేయులు మరియు మీడియా ప్రతినిధులు కె.వీరయ్య,లక్ష్మణ్,జిన్నా, రామకృష్ణ,హరి,మూర్తి,కిషోర్, రాజు,రవి,అశోక్, అజయ్ ముత్తేశ్వర్రవు, నరేష్,ముత్యాల శ్రీనివాస్, , ప్రతాప్,అశోక్ వర్ధన్,పవన్,నాగేశ్వరరావు, సురేష్,వెంకట్,, బాలు సామ్నా జిల్లా

# జర్నలిస్టులపై దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం

గూడూరు , వాస్తవ తెలంగాణ :రాప్తాడు లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గూడూరు పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు నిరసన ప్రదర్శన నిర్వహించారు అనంతరం కలెక్టర్ వినతిపత్రం అందజేశారు గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు నిరసన ప్రదర్శన నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు వీరికి టిఎన్ఎస్ఎఫ్ ,బిజెపి, బీజేవైఎం, సిపిఐ, సిఐటియు జనసేన నాయకులు మద్దతు తెలియజేశారు కలెక్టర్ లక్ష్మి శ కు వినతి పత్రం అందజేశారు విలేకరులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకు వస్తున్న విలేకరులపై దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరల ఇటువంటి



దాడులు జరగకుండా ప్రభుత్వం నియంత్రించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విలేకరులు పలు పార్టీల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు .

# రామాలయం పునః ప్రతిష్ఠకు యడ్లపల్లి రామ్ సుధీర్ కి ఆహ్వానం అందించిన గ్రామస్థులు



(వాస్తవ తెలంగాణ ) పెదన :పెదన నియోజకవర్గం, గూడూరు మండలం, లేళ్లగరువు గ్రామంలో పునర్నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి పెదన నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ రోజు విజయవాడలోని రామ్ సుధీర్ గారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి (ఫిబ్రవరి 28) న లేళ్లగరువు గ్రామంలో జరగనున్న ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందచేసిన ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాయపురెడ్డి గణేష్,రాయపురెడ్డి శ్రీనివాసరావు, రావి ప్రసాద్, చిన్న, పుప్పాల రామ్మోహన్ రావు, తోట వీరవెంకటేశ్వర రావు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొండాయపాలెం పంచాయతీలో ప్రభుత్వ భూమి కబ్జా

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం పున్నం వారి చింతల రెవెన్యూ పరిధిలోని మాసాయిపేటలో గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు గానుగపంటపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కలిసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు భూమిని చదును చేస్తున్న విషయం గమనించిన గ్రామస్తులు అక్కడికి పోయి అడ్డుకున్నారు పశువుల మేత పోరంబోకు భూమిలో రెండు ఎకరాలను గానుగ పెంట పల్లెకు చెందిన ఇద్దరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించి సదువు చేస్తున్నారని తెలుసుకొని గ్రామస్తులు మహిళలు అక్కడికి పోయి అడ్డుకున్నారు

# ఈవీఎంలు రద్దు చేయాలి

**బ్యాలెట్ పేపర్ అమలు చేయాలి**
**భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక డిమాండ్**
**సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన**
**పార్టీలకతీతంగా బ్యాలెట్ సాధన సమితి ఏర్పాటు**
**నిరసన తెలుపుతున్న ఐక్యవేదిక సభ్యులు**
**కలెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం.**

గూడూరు :, వాస్తవ తెలంగాణ .ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అంటూ భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక సభ్యులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సమన్వయ కర్త షేక్. జమాలుల్లా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) లపై సందేహాలు ఉన్నాయన్నారు. ఓటరు తీర్పును తారుమారు చేసే పరిస్థితి ఈవీఎంలకు ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎలక్షన్ కమిషన్ ఈవీఎంలను తొలగించి వాటి స్థానంలో పాతపద్ధతిలో బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, షేక్. కాలేషాలు మాట్లాడుతూ బీజేపీ ఈవీఎంల టాంపరింగ్ చేస్తోందని అనేక మంది మేధావులు దేశ వ్యాప్తంగా విమర్శిస్తున్నారని తెలిపారు. న్యాయవాదులు కూడా ఈ విషయమై పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ



అధ్యక్ష, ఉపాధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర, వేగూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ ఎంతో అభివృద్ధి సాధించిన ప్రస్తుత హైటెక్ యుగంలో దేనినైనా తారుమారు చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం ఈవీఎం వద్దు బ్యాలెట్ ముద్దు, రాజ్యాంగాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ లక్ష్మీషా కు వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, రైతు సంఘం నాయకులు సీవీఆర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటమడుగు వెంకట సుబ్బరాజు, మాజీ అట్రాసిటీ కమిటీ సభ్యులు అరవ పార్వతయ్య, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎల్వీ సుబ్బయ్య, షేక్. రఫీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు లో సిద్ధం సభను విజయవంతం చేసుకుని తిరిగి వచ్చిన మూసానపల్లి వైసీపీ నాయకులు

## ఆలూరు నుండి బయలుదేరి రాప్తాడు సిద్ధం సభ విజయవంతం చేసి తిరిగి వచ్చిన మూసానపల్లి వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ సోమశేఖర్.





ఆలూరు ఫిబ్రవరి 19 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండలం పరిధిలోని మూసానపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని వైసీపీ నాయకులు యువకులు అభిమానులు భారీ ఎత్తున రాప్తాడు సిద్ధం సభకు బయలుదేరి సభను విజయవంతం చేసుకుని తిరిగి తమ స్వగ్రామం చేరుకున్నట్లు వైసీపీ నాయకుడు మాజీ సర్పంచ్ సోమశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఆలూరు నియోజకవర్గం పై మూడవసారి ముచ్చటగా వైసీపీ జెండా ఎగురువేస్తామని అన్నారు. ప్రస్తుత ఆలూరు నియోజకవర్గం వైసిపిఇంచార్జ్ ఉసినే విరుపాక్షి సుమారు 60 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తారని మొట్టమొదటి విజయం ఆల్ఫాబెట్టా ప్రకారం ఆలూరు నుండే వైయస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందజేస్తామని ఆయన అన్నారు. సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడినట్లు ఫ్యాను ఇంటిలోనే ఉండాలి, సైకిల్ బయట ఉండాలి, తాగి పడేసిన గ్లాసు సింక్ లోనే ఉండాలి, సిగలో పెట్టుకున్న కమలాపువ్వు నలిగిపోవాలి అని ఆయన అనడం అక్షర సత్యం అని ఆయన అన్నారు. రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు రాష్ట్ర ప్రజలకు తాను అనుకున్న విధంగా సంక్షేమ పథకాలు అందించి ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూసానపల్లి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆలూరు బృందావన్ కాంప్లెక్స్ లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభించిన స్టేట్ బ్యాంక్ ఆఫీసర్ మల్లికార్జున నాయక్.

ఆలూరు ఫిబ్రవరి 19 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు పట్టణంలోని బృందావన్ కాంప్లెక్స్ లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని సంస్థ జిల్లా కోఆర్డినేటర్ నబి రసూల్ ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ ఆదేశాల మేరకు మల్లికార్జున నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ కెనరా బ్యాంకు ఇండియన్ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో వివిధ జిల్లాల వివిధ మండలాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్థాపించడం అయినది అన్నారు. అదేవిధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పు లో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను సంప్రదించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి మరియు ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఒకవేళ జరిగితే ఫిర్యాదు చేయడానికి నష్టపరిహారం పొందడానికి సూచనలతో అనేక సందేశాలను తరచుగా సామాన్య ప్రజానీకానికి తెలియజేస్తుంది ఈ సంస్థ అన్నారు. ఈ సంస్థ నిర్వాహకులు అందులో పనిచేయుచున్న కౌన్సిలర్లు అవసరమైన సహాయ సహకారాలు ఉచితంగా అందిస్తారు, ప్రజలందరూ ఈ క్రింది తలపై అవగాహన పెంచుకొని ఆర్థిక మోసాలకు గురికాకుండా ఉండాలని ఆయన కోరారు. మరి ముఖ్యంగా ఈ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది నాలుగు మండలాల పరిధిలోని ప్రతి గ్రామంలో తిరిగి ప్రజలను చైతన్య పరుస్తూ వారు పొదుపు చేసుకుంటున్న డబ్బును సురక్షితంగా ఉంచే విధంగా సూచనలు చేస్తూ ప్రజలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని వారు తెలియజేశారు. అనంతరం ఎస్ ఎస్ టి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నబి రసూల్ మాట్లాడుతూ బ్యాంకులో అందించే సేవింగ్ ఖతకాలను రుణ పథకాలను బీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభోత్సవానికి చేసిన ప్రతి ఒక్కరికి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి అశోక్ కుమార్, ఆలూరు సి ఎఫ్ ఎల్ కౌన్సి లర్స్ వలి, మరియు సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నబి రసూల్ కౌన్సిలర్లు వలి, సురేష్, మరియు గ్రామ ప్రజలు జయచంద్ర, రాజేష్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.







# ఆంధ్రజ్యోతి విలేఖరి పై దాడులు వైసిపిపిరికిపంద చర్య

**అనంత ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ దాడికి నిరసనగా ఆలూరు లో వెల్లువెత్తిన నిరసనలు**
**జర్నలిస్టుల ఆందోళనకు ప్రజాసంఘాల మద్దతు.**




ఆలూరు ఫిబ్రవరి 19 సుధీనం న్యూస్:– ఆలూరు అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన సిద్ధం సభలో బాగంగా ఆంధ్రజ్యోతి పోటో గ్రాఫర్ కృష్ణ పై వైసీపీ నాయకులు దాడి ని ఖండిస్తూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆలూరు నియోజకవర్గ కేంద్రం లో వివిధ ప్రజాసంఘాల నాయకులు భారీ ఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టి,అంబేద్కర్ కూడలిలో దర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ విజయ కుమార్ కి వినితపత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమానికి ఆలూరు మాజీ టీడీపి ఇంఛార్జి వైకుంతం శివప్రసాద్ ,జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర, తెలుగు యువత తాలూకా కార్యదర్శి బండారు



మారుతి,పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, కోట్ల యూత్ రాము,సిపిఎం,సి పి ఐ నాయకులు నారాయణ స్వామి, శాకిర్, గోపాల్, భూపేష్, రామాంజినేయులు, జిల్లా నాయకులు స్వరూప్ కుమార్, శ్రీదర్, తాలూకా అధ్యక్షులు సురేష్, ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ రాజేష్ నాయుడు, మండల అధ్యక్షులు వీరబద్రి,తాలూకా నాయకులు గోపాల్, యశోద కుమార్, భీమా, గుత్తి నాగరాజు, రామ్ మోహన్,కిరణ్, గోవింద రాజులు. అంజి,ఉషేన్,రాజేష్ కన్న,వీరేష్, ప్రైమ్ 9 గోపాల్, కురుకుంద గోపాల్,ఖాదర్,ఎర్రి స్వామి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎమ్మెల్యే రఘుపతిపై మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ తీవ్ర విమర్శలు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్, బాపట్ల ఎమ్మెల్యే కోనా రఘుపతిపై తీవ్ర విమర్శలు చేశారు. రఘుపతి అవినీతిపై ఆధారాలతో సహా ప్రజల ముందుకు వస్తానని హెచ్చరించారు. రఘుపతిని "బాపట్లను నిలువునా దోచుకున్న అవినీతి తిమింగలం" అని ఘాటుగా విమర్శించారు. కోనా బాధిత సంఘానికి ప్రభుత్వం మారిన వెంటనే న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాపట్ల చరిత్రలో ఇంత అవినీతి ఎమ్మెల్యే ఎప్పుడూ లేదని అన్నారు. క్విడ్ ప్రో కో ను రాష్ట్రంలో పరిచయం చేసిన వ్యక్తి కోనా ప్రభాకర రావు అని ఆరోపించారు. రాజ్యాంగ పదవుల్లో అవినీతి చేసి సతీష్ తండ్రి సస్పెండ్ అయినట్లు నిజం కాదా అని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తిపై విమర్శలు చేయకూడదని ఇన్నేళ్లు ఆగానని చెప్పారు. బాపట్లను అభివృద్ధి చేసింది తానూ, తన తండ్రి మాత్రమేనని రఘుపతి చెప్తున్న మాటలను ఖండించారు. రెండు సార్లు ఓడిపోయినా 3 వేల మంది పేదలకు ఉపాధి చూపించానని గుర్తు చేశారు. తాను పారిపోయే వ్యక్తి కాదని, ప్రాణం ఉన్నంత వరకు బాపట్లలోనే ఉంటానని స్పష్టం చేశారు. రఘుపతి అవినీతిని ప్రశ్నించే ధైర్యం ఉన్న ఒక్క మగాడు తాను మాత్రమేనని అన్నారు.

తన ధైర్యం, మొడితనం గురించి బాపట్ల ప్రజలను అడగాలని



సూచించారు. "కోనా" కుటుంబానికి "అన్నం" కుటుంబం చేసిన మేలు ఏంటో కోనా గోవింద రాజులుని అడగండి అని సవాల్ విసిరారు. 15 రోజుల తర్వాత రఘుపతి మాట వినే వారు ఒక్కరు కూడా ఉండరని అన్నారు. "ఖబడ్దార్ కోనా... ఇక కాస్కో..." అంటూ రఘుపతిని హెచ్చరించారు. అన్నం సతీష్ వ్యాఖ్యలు బాపట్ల రాజకీయాల్లో కలకలం రేపాయి. రఘుపతిపై అవినీతి ఆరోపణలు రాజకీయంగా ఎంత ప్రభావం చూపుతాయో వేచి చూడాలి. అదనపు సమాచారం. ఈ వివాదంపై రఘుపతి ఇంకా స్పందించలేదు. ఈ

# సేవాలాల్ జయంతి పాల్గొన్న గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కేసు

కూసుమంచి వాస్తవ తెలంగాణ:కూసుమంచి లో జరిగిన సేవాలాల్ జయంతి సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్.. మనవహింస,మద్యపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సంత్ సేవాలాల్ సూచించారు మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారు.. ఇందిరమ్మ రాజ్యం మీద బంజారాలకు నమ్మకం, విశ్వాసం ఉంది.. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 న సంత్ సేవాలాల్ జయంతి కి సెలవు ఇచ్చింది.. కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ రాజ్యానికి బంజారాలకు ఉన్న బంధమ్ పెవికల్ బంధం. బంజారాలను ఎస్టీ లో చేర్చింది ఇందిరాగాంధీ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 70 రోజుల మాత్రమే అయ్యింది.. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చాము ఇప్పటికే రెడ్డి గ్యారెంటీ లు అమలవుతున్నయి.మరో రెండు అమలు కాబోతున్నాయి. ఇచ్చిన గ్యారెంటీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తాం... ప్రజలకు మంచి



చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్-వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని ఛత్రపతి శివాజీ చౌక్ దగ్గర సోమవారం శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నాగల్గిద్ద మండల యువత యువకులు అభిమానులు ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరించారు. అనంతరం టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ అనంతరం మాట్లాడుతూ పశ్చిమ భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగలులను ఎదిరించి తన రాజ్యాన్ని నెలకొల్పాడు తన జీవితాంతం ప్రజా శ్రే-యస్సుకై ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకొని అందరివాడు అయ్యాడు అని వారన్నారు అదేవిధంగా మరాఠా సామ్రాజ్య స్థాపకుడిలో ఛత్రపతి శివాజీ అగ్రకన్యుడు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద




మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, సంజీవ్ పటేల్, %జుఖుఎం% చైర్మన్ శ్రీకాంత్, సిద్దయ్య స్వామి, సంగిశెట్టి, కలప్ప, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సహస్రార్జున పిరమిడ్ ధ్యాన మందిరానికి భూమి పూజ

ఆర్మూర్ ఫిబ్రవరి 19 వాస్తవ తెలంగాణ న్యూస్ :జగద్గురు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ మార్గదర్శకత్వంలో మోర్తాడ్ మండలం శెట్ పల్లి గ్రామంలో పద్మ శ్రీనివాస్ దంపతుల ఇంటి వద్ద “”సహస్రార్జున పిరమిడ్ ధ్యాన మందిరం “”15 లి 15 ధ్యాన మందిరానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది.పద్మా శ్రీనివాస్ దంపతులు వారి కుమారుడు మిథున్ చక్రవర్తి సమాజ హితం కోసం ఒక చక్కని ధ్యాన మందిరం నిర్మించడానికి శ్రీకారం చుట్టారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారాం రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లగంగా రెడ్డి, సభ్యులు డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, వెంచిర్యాల రాజేశ్వర్ రెడ్డి, అమృత్ రావు లు



# బోరంచ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో సోమవారం మరాఠా మ౦-హరాజ్ శ్రీశ్రీ చత్రఫత శివాజీ జయంతి వేడుకలు సందర్భంగా బోరంచ గ్రామంలో గ్రామ యువత యువకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు సమక్షంలో శ్రీశ్రీ మహారాజ్ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని వాడవాడలా లో శోభాయాత్ర నిర్వహిస్తూ ఆటపాటలతో తిరుగుతూ శ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు శ్రీశ్రీ మహారాజ్ ఛత్రపతి శివాజీ అభినందనలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ఖమ్మం 1 టౌన్ : ముస్తఫానగర్ ప్రాంతం నందు సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం1 టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కిసాన్మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ , జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , రాష్ట్ర నాయకులు శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వ-ర్లు పాల్గొని పూల మాలలు వేసి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ , ధైర్యానికి , దేశభక్తికి , దైవభక్తికి , ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్ , ఆయన అత్యుత్తమ నాయకత్వం , సాంఘిక సంక్షేమంపై , నిబద్ధత తరతరాలుగా ప్రజలను స్ఫూర్తినిస్తూనే ఉంది సత్యం , న్యాయం , విలువల కోసం పోరాటం చేసిన మహానుభావుడని , ఆయన ఆశయ సాధన కోసమే కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్ , మంద సరస్వతి , దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల్ల వీరస్వామి , జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ,1 టౌన్ ప్రధాన కార్యదర్శి డి కొండ శ్యామ్ , దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్ , ఖమ్మం



అసెంబ్లీ నియోజకవర్గం లీగల్ కన్వీనర్ తుమ్మ శివ ,1 టౌన్ ఉపాధ్యక్షులు పాలెపు రాము , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్ , పెద్దోజు ఉదయ్ తదితరులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చెక్క నగీష్ కేంద్రానికి చేయూత మేకపాటి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని చెక్క నగిష్ కేంద్రానికి చేయూత అందిస్తానని వైసిపి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు పట్నంలోని దిలార్ బావి వీధి షబ్బీర్ కాలనీ దేవలాలగడ్డ ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నయా లేదా అని ఆరా తీశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్ష

ఆర్మూర్ ఫిబ్రవరి 19 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ (ఎఫ్.పి.ఎస్.టి) మరియు తెలంగాణ బయోసైన్స్ టీచర్స్ ఫోరం (టి బి ఎస్ టి) వారి సారధ్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) పురస్కరించుకొని ఈనెల 20వ తేదీన జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉదయం 11 గంటల. నుండి 12 గంటల వరకు నిజామాబాద్ శంకర్ భవన్ నందు జరుగునని ఎఫ్ పి ఎస్, టి బి ఎస్ టి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. శివప్రసాద్, పి. రఘునాథ్ ఇ.శేఖర్ తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నిజామాబాద్ జిల్లాలోని 33 మండలాలలో ఈ నెల 17న మండలస్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని మండల స్థాయి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు మంగళవారం 22-02-2024 నా ఉదయం 10 గంటల వరకు శంకర్ భవన్ పాఠశాలకు రావాలని కోరడం



జరిగింది. జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మొదటి మూడు స్థానాల్లో ఎంపికైన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 24-02-2024 న జరగబోయే పరీక్షల్లో పాల్గొంటారని, విద్యార్థులు సకాలంలో రావాలని సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు 9391111093. అని తెలపడం జరిగింది

# జ్ఞాన యజ్ఞాన్ని అందరికీ పంచాలనేదే ఆచార్య కూరెళ్ల విఠలాచార్య వారి అభిమతం

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ గౌడ్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఎల్లంకి గ్రామంలో సోమవారం ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయం లోని సాయి సభా మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక పని చేయాలంటే ఎంత కష్టమో అందరికీ తెలుసని, అలాంటిది గ్రంథాలయాన్ని ప్రారంభించే బృహత్కర్యాన్ని విఠలాచార్య ప్రారంభించి సఫలీకృతులయ్యారని, కర్త కర్మ క్రియ అంతా వారేనని అన్నారు. గ్రంథాలయాల ఏర్పాటు వంటి మంచి కార్యక్రమాలు సమాజానికి చాలా కావాలని, 60 ఏళ్ల కిందనే వారు పుస్తక ప్రాముఖ్యతను గమనించి గ్రంథాలయాలను ప్రారంభించాలని అనుకున్నారని, అక్షరాస్యత పెంచాలని వారి ఉద్దేశమని అన్నారు. రాజా రామ్మోహన్ రాయ్ లాంటి సంఘ సంస్క-ర్తలు గ్రంథాలయాలు లేకపోతే విద్య లేదని, సమాజానికి ఉపయోగం లేదని గ్రహించి స్వాతంత్ర ఉద్యమంతోపాటు గ్రంథాలయాల ఉద్యమాలు కూడా సమాంతరంగా నడిపారని అన్నారు. రాష్ట్రంలో







1892 లో హైదరాబాద్ అఫజల్ గంజ్ లో మొదటి గ్రంథాలయం ప్రారంభమైందని, 1901 లోని కోఠి లోని శ్రీకృష్ణదేవరాయ లైబ్రరీ, 1943 లో ఆంధ్ర ఆంధ్ర సరస్వతి వారి లైబ్రరీ ప్రారంభమై ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయని, వట్టికోట ఆల్వార్ స్వామి, స్వామి రామానంద తీర్థ వంటి ప్రముఖులు గ్రంధాలయోద్దారణకు కృషి చేశారని, వారి బాటలోనే విఠలాచార్య గారు పుస్తకం విలువ తెలిసి 1984 లో ఎల్లంకి గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారని, జ్ఞానం అందరికీ పంచాలనేది వారి కోరిక అని అన్నారు. వారికి పల్లెలు అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఎల్లంకి గ్రామాన్ని పట్టుకొని ఉన్నారని, నగరాలలోని వారు ఊర్లలోకి రావాలని, గ్రామాలలోని గ్రంథాలయాలలో చదువుకోవాలని వారు ఆనాడే చెప్పారని అన్నారు. వారు ఇప్పటివరకు 30 పుస్తకాలు రాశారని, క్రమశిక్షణ, హార్డ్ వర్క్ వారి ఆరోగ్య రహస్యమని అన్నారు. భారత ప్రధానమంత్రి స్వయంగా మన్ కీ బాత్ లో విఠలాచార్య గురించి ప్రస్తావిస్తూ గ్రంథాలయాల ఏర్పాటుకు, పుస్తకాల సేకరణకు చేస్తున్న కృషిని వివరించారని అన్నారు. చివరికి పద్మశ్రీ కూడా వారిని వరించిందని, పద్మశ్రీ వెల్లంకి గ్రామానికి వచ్చిందని, వచ్చే ఏప్రిల్ మాసంలో ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల పద్మశ్రీ అందుకుంటారని, ఇది వెల్లంకికికే కాదు అందరికీ గర్వకారణమని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాలలో మన జిల్లాకు రెండు పద్మశ్రీలు వరించాయని, చదువడం పైన ప్రేమను పెంచినందుకు కూరెళ్ల విఠలాచార్య గారికి, భగవద్గీతను బంజారా భాషలో వ్రాసినందుకు డాక్టర్ కేతావత్ సోమలాల్ రావడం అందరికీ గర్వకారణమని అన్నారు. కూరేళ్ల విఠలాచార్య సమాజానికి ఏదో చేయాలనే దృక్పథం, నిరంతర కృషి వలన అవార్డులు వస-త్నాయని, నిజజీవితంలో వారి సింప్లిసిటీ అందరం నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుత స్పీడ్ యుగంలో గ్రంథాలయం స్థాపన గొప్ప విషయని, రీడింగ్ అలవాటుకు అందరం కృషి చేయాలని, ఇలాంటి కార్యక్రమాలకు సార్ధకత ఉంటుందని అన్నారు. జస్టిస్ కె.లక్ష్మణ్, డాక్టర్ విఠలాచార్యల గురు శిష్య బంధం ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉన్నత స్థానాలకు చేరిందని అన్నారు. విఠలాచార్య ఆకాంక్షలు అందరం విజయవంతం చేయాలని, చదవడంలోని గొప్పతనాన్ని గ్రహించాలని అన్నారు.డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ.ఎక్కడికి వెళ్లినా రెండు మూడు ఏళ్లకైనా ఒకసారి అందరం పల్లెకు రావాలని, పల్లెలో పుట్టినందుకు ఎంతో కొంత పల్లెటూర్లకు సేవ చేయాలని, నాకు వచ్చిన అవార్డులు పల్లెటూరికే అంకితమని, నా ఆస్తి గ్రంథాలయమే అని అన్నారు. నాకు మంచి శిష్యులు ఉన్నారని, నా గ్రంథాలయంలోని పుస్తకాలు వాటంతట అవే వచ్చాయని, సాహితీ మిత్రులు ఇచ్చారని అన్నారు. ఇది ఒకరితో అయ్యేది కాదని అందరం కలిస్తేనే నెరవేరుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నాకు ప్రకటించిన 25 లక్షలకు మరో 25 లక్షలు జోడించి గ్రంధాలయాల కృషికి వెచ్చిస్తానని అన్నారు.ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మాట్లాడుతూ నేను పుట్టిన చల్లగరిగ గ్రామంలో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నానని, నా సినీ జీవితం లోని సాహితీ ప్రక్రియకు గ్రంథాలయమే కారణమని, నా పాటకు మూలం నా ఊరు నా గ్రంథాలయమే అన్నారు.కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, రచయితలు, కవులు సాహితీ ప్రియులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బస్తీల్లో పెట్రోలింగ్ పెంచాలి: రాపోలు లింగస్వామి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 , వాస్తవ తెలంగాణ న్యూస్:చంపాపేట పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం మత్తులో దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాపోలు లింగస్వామి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అటుగా వెళ్లే మహిళల పట్ల ఈ పోకరీలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. సదరు పోకరీలు ఇళ్లల్లో దూరి చోరీలకు యత్నిస్తున్నారని తెలిపారు. చంపాపేట్ డివిజన్ పరిధి దుర్గా భవానినగర్ రోడ్డు నెంబరు 7లోని ఓ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి మిట్ట మధ్యాహ్నం మద్యం మత్తులో ఇంట్లోకి చొరబడి డబ్బులు ఇవ్వాలని గొడవ చేస్తూ వారిని ఇబ్బందులకు గురిచేశారని వివరించారు. తాజాగా అదే ఇంట్లో శనివారం రాత్రి తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి గోడ దూకి 2వ అంతస్తుపైకి ఎక్కి చోరికి పాల్పడే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న మహిళ లేచి చూడగా తలుపు ముందు చీకట్లో నిలబడడంతో అప్రమత్తమైన మహిళ వెంటనే ఇంట్లోకి వెళ్లి కుటుంబసభ్యులకు విషయం తెలపడంతో బయటకు వచ్చి చూడగా





బెదిరించే ప్రయత్నం చేశారని తెలిపారు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేయగా అప్రమత్తమై దొంగ చాకచక్యంగా గోడ దూకి తప్పించుకున్నాడని అన్నారు. వరుసగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని లింగస్వామి కోరారు.

# సాహితీవేత్తల కృషి ప్రశంసనీయం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ



సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన గ్రంథాలయం నూతన భవనం ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం



ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ కూరెళ్ల విఠలాచార్య వృద్ధాప్యంలో సాహిత్య రంగంతో పాటు సామాజిక రంగానికి సేవ చేయటం గర్వించదగ్గ విషయమన్నారు.అక్షర జ్ఞానం పెంపొందించాలనే లక్ష్యంతో సోంత ఇంటినే గ్రంథాలయం గా మార్చడం ప్రశంసనీయం అన్నారు.దేశ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ లభించడం చాలా అభినందనీయం అని అన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028